www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 79 సోమవారం, ఆగస్టు 03, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# 4 ఏపీ, ఆస్ట్రేలియా మధ్య ఒప్పందాలు

- ఐఐటీ తిరుపతిలో సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు
- విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన ఫలితంగా కుదిరిన ఎంవోయూలు
- లోకేష్, ఆస్ట్రేలియా మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో సంతకాలు



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య బంధం మరింత బలపడింది. క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంచుకుంటూ ఇరుపక్షాలు నాలుగు వ్యూహాత్మక ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకున్నాయి. ఉండవల్లిలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, అభివృద్ధి సహాయ మంత్రి జూలియన్ హిల్ హాజరయ్యారు. ఇటీవల మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ పర్యటన సందర్భంగా అక్కడి సంస్థలతో జరిపిన చర్చలు, ఏపీలో పెట్టుబడులకు ఇచ్చిన ఆహ్వానం ఫలితంగానే ఈ ఒప్పందాలు సాకారమయ్యాయి.

**1. ఐఐటీ తిరుపతిలో సోలార్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్**


మొదటి ఒప్పందం ప్రకారం, విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (జశీజుజు), ఐఐటీ తిరుపతి, ఆస్ట్రేలియాలోని

మిగతా 2లో.

# వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం

## .. యువతకు ప్రధాని మోదీ పిలుపు

- వికసిత భారత్ సంకల్ప అభియాన్‌లో భాగంగా 'నశా ముక్త్ యువ' ప్రారంభం
- మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలంటూ యువతకు ప్రధాని మోదీ పిలుపు
- దేశవ్యాప్తంగా ప్రతి ఆదివారం క్రీడలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ
- గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైనట్లు వెల్లడించిన ప్రధాని



**ఢిల్లీ :** దేశ యువత మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారికి దూరంగా, శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే 'వికసిత భారత్' సంకల్పం నెరవేరుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో నేటి తరం యువత చూపిస్తున్న నిబద్ధత, సామాజిక స్పృహ తన నమ్మకాన్ని మరింత బలపరిచాయని ఆయన ప్రశంసించారు.

మిగతా 2లో.



# యుద్ధానికి బ్రేక్..

- ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందన్న ట్రంప్
- ఇరాన్‌పై జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్టు ప్రకటించిన ట్రంప్
- ఇరాన్, పశ్చిమాసియా దేశాల విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయమన్న అధ్యక్షుడు
- హర్మూజ్ జలసంధిని తెరవాలనేది ఒప్పందంలో కీలక షరతు
- ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా అంగీకరించిందని వెల్లడి
- అమెరికా దూకుడుగా వ్యవహరిస్తే తిప్పికొడతామని ఇరాన్ హెచ్చరిక


ఇరాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య ప్రకటన చేశారు. ఇరాన్‌పై వారాంతంలో జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్టు ఆదివారం వెల్లడించారు. ఇరాన్‌తో పాటు ఇతర పశ్చిమాసియా దేశాలు చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఓ ఒప్పందానికి

మిగతా 2లో.

# రాష్ట్రాలకు ఫండింగ్

## ఏపీకి 4,597, తెలంగాణకు 2,370 కోట్లు

- ముందే పన్నుల వాటా నిధులు.. కేంద్రం సర్ప్రైజ్
- అడగకుండానే లక్ష కోట్లకు పైగా విడుదల
- ఉత్తరాదికి పెద్దమొత్తంలో దక్కిన నిధులవాటా
- అత్యధికంగా యూపీకి 19,208, బీహారు 10,845 కోట్లు




**ఢిల్లీ :** రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఊహించని సర్ప్రైజ్ ఇచ్చింది. అభివృద్ధి పనుల వేగాన్ని పెంచడమేలక్ష్యంగా భారీ ఆర్థిక సాయాన్ని అందించింది. మామూలుగా ప్రతినెల ఇచ్చే పన్నుల వాటాతోసంబంధం లేకుండా, ఒకేసారి ఏకంగా 71,09,019 కోట్లను అడ్వాన్స్ వాయిదా రూపంలో రాష్ట్రాల ఖజానాలోకి జమ చేసింది. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన కేంద్ర పన్నుల వాటా నిధులురాష్ట్రాలకు అందుతాయి. అయితే, ఈసారి ఆగస్టు 10న ఇచ్చే రెగ్యులర్ నిధులకు అదనంగా, పదిరోజుల ముందే ఈ భారీ అడ్వాన్సు కేంద్రం రిలీజ్ చేసింది. రాష్ట్రాల్లో

మిగతా 2లో.

# వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్ట్..

- ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షిని అరెస్ట్ చేసిన పోలీసులు
- టీడీపీ కార్యకర్త ఇంటిపై దాడి చేశారన్న ఆరోపణలు
- ఎమ్మెల్యేతో పాటు మరో 14 మందిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు
- ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి ఎదుట నిందితుల హాజరు
- అక్రమ అరెస్ట్ అంటూ వైసీపీ ఆరోపణ.. ఖండించిన ప్రభుత్వం



2లో.



2లో.

# దేశంలో రుతుపవనాల వింత పోకడ..

## ఒకచోట కుండపోత, మరోచోట ఉక్కపోత!

- దేశంలో అసమానంగా విస్తరించిన రుతుపవనాలు
- జాతీయ స్థాయిలో 11 శాతం వర్షపాత లోటు నమోదు
- పశ్చిమ భారత్‌లో దట్టమైన మేఘాలు.. ఉత్తరాదిన నిర్మలమైన ఆకాశం
- ఉపగ్రహ చిత్రాల ద్వారా రుతుపవనాల వ్యత్యాసాన్ని చూపిన ఐఎండీ
- ఆగస్టు 3 నుంచి ఉత్తర భారతంలో వర్షాలు మెరుగుపడే అవకాశం

# తక్కువ ధరకే బియ్యం..

- సామాన్యులకు ఊరటనిస్తూ ప్రభుత్వ బియ్యం అమ్మకాలు
- విజయవాడలో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహార్
- రైతు బజార్లు, మిల్లుల్లో కేజీ రూ. 50, రూ. 52కే బియ్యం
- త్వరలో కందిపప్పు, పామాయిల్ కూడా తక్కువ ధరకే

2లో.





2లో.

# లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి..

- మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు
- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్
- ప్రభుత్వం తరపున జగన్మాతకు పట్టువస్త్రాలు, బోనం సమర్పణ
- ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క

# వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం

**మొదటిపేజీ తరువాయి**

నేడు 'నశా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రధాని వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించి ప్రసంగించారు.

దేశవ్యాప్తంగా యువతను ఏకతాటిపైకి తెచ్చి, మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. 'మై భారత్' వాలంటీర్ల నేతృత్వంలో ఇది ఒక ప్రజా భాగస్వామ్య (జన్ భాగీదారీ) ఉద్యమంగా రూపుదిద్దుకుంది. "మనం ఒక గొప్ప, ముఖ్యమైన సంకల్పం కోసం ఇక్కడ సమావేశమయ్యాం. ఈ కార్యక్రమం కేవలం ఒక వ్యక్తి, కుటుంబం లేదా సమాజం కోసం కాదు. ఇది దేశం కోసం. వికసిత భారత్ దిశగా దేశం అడుగులు వేస్తున్నప్పుడు, యువత డ్రగ్స్ సమస్యకు దూరంగా ఉండటం అత్యవసరం" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా కాశీతో ఈ కార్యక్రమానికి ఉన్న అనుబంధాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు. "కాశీ ఎంపీగా, ఈ కార్యక్రమం గతేడాది పవిత్ర కాశీ క్షేత్రంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం కావడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. దీనివల్ల ఈ కార్యక్రమానికి శాస్త్రీయ దృక్పథంతో పాటు ఆధ్యాత్మిక శక్తి, సాధువుల ఆశీస్సులు, సాంస్కృతిక వారసత్వం కూడా తోడయ్యాయి" అని ఆయన అన్నారు. 2025 జులైలో వారణాసిలో జరిగిన యూత్ స్పిరిచ్యువల్ సమ్మిట్‌లో దేశంలోని 125 ఆధ్యాత్మిక సంస్థలు ఐదేళ్ల రోడ్‌మ్యాప్‌తో 'కాశీ డిక్లరేషన్'ను ఆమోదించాయని, వారంతా లక్షలాది పౌరులకు సేవ చేస్తున్నారని మోదీ వివరించారు. యువతను దేశానికి 'అమృత తరం' (అమృత్ పీఢి)గా అభివర్ణించిన ప్రధాని.. "రాబోయే 20-25 ఏళ్లలో మీ జీవితాలకు మీరే దిశానిర్దేశం చేసుకుంటారు. 2047 నాటికి వికసిత భారత్ సంకల్పాన్ని సాకారం చేసేది మీరే. ఆ విజయాన్ని సంపూర్ణంగా ఆస్వాదించేది కూడా మీరే. దేశానికి మీ శక్తి, సృజనాత్మకత, ప్రతిభ ఎంతో అవసరం. కాబట్టి దేశం కోసం, మీ సొంత జీవితాల కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండండి" అని పిలుపునిచ్చారు.

ఈ ప్రచారంలో భాగంగా ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా క్రీడా కార్యక్రమాలు, వాకథాన్‌లు, ధ్యాన శిబిరాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 'మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే యువతే వికసిత భారత్‌కు అసలైన బలం' అనే సందేశాన్ని దేశంలోని ప్రతి యువకుడికి చేర్చడమే ఈ ఉద్యమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# యుద్ధానికి బ్రేక్..

**మొదటిపేజీ తరువాయి**

సంబంధించిన పరిమితులపై అంగీకారం కుదిరిందని ఆయన తెలిపారు. అయితే, ఈ ఒప్పందం వేగంగా ఖరారైతేనే దాడుల విరమణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ వివరాలు పంచుకున్నారు. త్వరలో కుదరబోయే ఒప్పందం ప్రకారం.. హార్మూజ్ జలసంధిని తక్షణమే, సంపూర్ణంగా తెరవడంతో పాటు, ఇరాన్ అణు ముప్పునకు ముగింపు పలకాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. "ఒప్పందం పరిమితులపై అంగీకారం కుదిరినందున, ఎటువంటి దాడికి పాల్పడవద్దని ఇరాన్, ఇతర పశ్చిమాసియా దేశాలు మమ్మల్ని కోరాయి. ఈ విజ్ఞప్తి ఆధారంగా, ప్రపంచ ప్రయోజనాల దృష్ట్యా దాడిని రద్దు చేసేందుకు అంగీకరించాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాశారు. గత ఐదు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే ఈ ఒప్పందం పూర్తి చేసే ప్రయత్నంలో అమెరికాతో చేతులు కలిపేందుకు ఇజ్రాయెల్ కూడా అంగీకరించిందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఈ అంశంపై ఇజ్రాయెల్ నుంచి తక్షణమే ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

మరోవైపు, అమెరికా ఎలాంటి సాహసోపేత చర్యలకు పాల్పడవద్దని టెహ్రాన్ ఈ వారాంతంలో తీవ్రంగా హెచ్చరించింది. ఇరాన్ లక్ష్యాలపై కొత్త దాడులు చేస్తామన్న ట్రంప్ బెదిరింపులను నిజం చేస్తే, నిర్ణయాత్మకంగా ప్రతీకారం తీర్చుకుంటామని స్పష్టం చేసింది. శనివారం టర్కీ, పాకిస్థాన్, సౌదీ అరేబియా ఉన్నతాధికారులతో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వేర్వేరుగా ఫోన్‌లో మాట్లాడారు. అమెరికా 'అస్థిరపరిచే చర్యల' వల్ల కలిగే పరిణామాల గురించి ఆయన చర్చించారు. ఏదైనా దురాక్రమణకు పాల్పడితే గట్టిగా బదులిస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో, తమ దేశంలోని పలు కీలక కేంద్రాలపై ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లను ధ్వంసం చేసినట్లు కువైట్ సైన్యం ప్రకటించింది.

# లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి..

**మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు**

**హైదరాబాద్**



సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లష్కర్ బోనాల జాతరలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భగుడిలో మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీఆర్ఎస్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా పాల్గొన్నారు. వారు కూడా అమ్మవారికి పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రాష్ట్రాలకు ఫండింగ్

**మొదటిపేజీ తరువాయి**

మౌలిక సదుపాయాల కల్పన,రోడ్లు, ప్రాజెక్టులు వంటి 'క్యాపిటల్ ఎక్స్ పెండిచర్' పనులను వేగవంతం చేయడానికే ఈ ముందస్తుపంపిణీ చేపట్టినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. చేతిలో సరిపడా నిధులు ఉంటే రాష్ట్రాలు అభివృద్ధి పనుల్లో మరింత అగ్రెసివ్గా ముందుకెళ్తాయని కేంద్రం భావిస్తోంది.

**యూపీకి అత్యధిక నిధులు!**

కేంద్రం విడుదల చేసిన మొత్తంలో జనాభా, ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం అత్యధిక లబ్ధి పొందిన రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ నిలిచింది. యూపీకి అత్యధికంగా 3 19,208 కోట్లు దక్కాయి. ఆ తర్వాత స్థానాల్లో బిహార్కు 10,845 కోట్లు, మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి 78,010 కోట్లు కేటాయించారు. అలాగే పశ్చిమ బెంగాల్ కు 37,866 కోట్లు, మహారాష్ట్రకు 37,022 కోట్లు లభించాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు..

దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర నిధుల కేటాయింపు భారీగానే జరిగింది. ఆంధ్రప్రదేశ్కు 4,597 కోట్లు దక్కగా, తెలంగాణ రాష్ట్రానికి 2,370 కోట్లు కేటాయించారు. కర్ణాటకకు 4,504 కోట్లు, తమిళనాడుకు 4,466 కోట్లు అందాయి. రాజస్థాన్ ఖాతాలో 76,460 కోట్లు, ఒడిశాకు 4,819 కోట్లు జమయ్యాయి. చిన్న రాష్ట్రాల విషయానికొస్తే సిక్కింకు 7365 కోట్లు, గోవాకు 398 కోట్లు, నాగాలాండ్కు 3524 కోట్లు కేటాయించారు.

**ఏమిటీ ట్యాక్స్ డెవల్యూషన్ ?**

దేశంలో కేంద్ర ప్రభుత్వం సేకరించే వివిధ రకాల పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో ఒక నిర్దిష్ట శాతాన్ని రాష్ట్రాలకు పంచాల్సి ఉంటుంది. దీనినే ఆర్థిక భాషలో 'ట్యాక్స్ డెవల్యూషన్' అంటారు. ఫైనాన్స్ కమీషన్ నిర్దేశించిన ఫార్ములా ఆధారంగా ఏ రాష్ట్రానికి ఎంత ఇవ్వాలో లెక్కిస్తారు. రాష్ట్రాలు తమ సొంత బడ్జెట్ నిర్వహణకు, ప్రజారోగ్య, సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అమలు చేయడానికి ఈ నిధులే ప్రాణాధారం. కాగా, ఆగస్టు 10న యథావిధిగా ఇచ్చే క్రమబద్ధమైన నెలవారీ పన్నుల వాటాను కేంద్రం వేరేగా విడుదల చేయనుంది. ఒకే నెలలో రెండుసార్లు నిధులు అందుతుండటంతో రాష్ట్రాల ఆర్థిక ఇబ్బందులు చాలావరకు తొలగిపోనున్నాయి.

# తక్కువ ధరకే బియ్యం..

**విజయవాడలో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్**

**విజయవాడ**




రాష్ట్రంలోని సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఊరట కల్పిస్తూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ మార్కెట్‌లో పెరుగుతున్న బియ్యం ధరలను నియంత్రించేందుకు, తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 130 రైతు బజార్లు, 500 రైస్ మిల్లుల వద్ద ప్రత్యేక కౌంటర్ల ద్వారా సబ్సిడీ బియ్యం విక్రయాలను ఆదివారం ప్రారంభించింది. విజయవాడలోని ఏపీఐఐసీ రైతు బజార్‌లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి, ప్రజలకు స్వయంగా బియ్యాన్ని అందజేశారు. ఈ పథకం కింద బీపీటీ సూపర్ ఫైన్ రకం బియ్యాన్ని కిలో రూ. 52కు, బీపీటీ రా రైస్‌ను కిలో రూ. 50కే విక్రయిస్తున్నారు. ఆధార్ కార్డు చూపించి ఒక వ్యక్తి 10 కిలోల వరకు బియ్యం కొనుగోలు చేయవచ్చు. బహిరంగ మార్కెట్‌లో రూ. 60 నుంచి రూ. 65 వరకు పలుకుతున్న ఈ రకం బియ్యాన్ని ప్రభుత్వం తక్కువ ధరకే అందుబాటులోకి తేవడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. "ప్రజలకు కష్టం రాకముందే వారిని ఆదుకునే ప్రభుత్వం మాది. మార్కెట్‌లో బియ్యం ధరలను సమీక్షించి, సామాన్యుడిపై భారం పడకుండా తక్కువ ధరకే బియ్యం అందించాలని నిర్ణయించాం. మా విజ్ఞప్తికి రైస్ మిల్లర్లు సానుకూలంగా స్పందించి సహకరించడం అభినందనీయం" అని తెలిపారు. భవిష్యత్తులో కందిపప్పు, పామాయిల్‌ను కూడా తక్కువ ధరలకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన రావు, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ నూపుర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, జనసేన నేత అమ్మిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ, ఆస్ట్రేలియా మధ్య 4 కీలక ఒప్పందాలు

యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ కలిసి ఐఐటీ తిరుపతి ప్రాంగణంలో 'సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయనున్నాయి. దీని ద్వారా ఏపీని సోలార్ తయారీ, పరిశోధన, ఆవిష్కరణలకు జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యం. ఈ సెంటర్‌లో అధునాతన సోలార్ పీవీ తయారీ, ప్యానెళ్ల రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై పరిశోధనలు జరుగుతాయి. సోలార్ సెల్ ఫిజిక్స్, మాన్యుఫ్యాక్చరింగ్, వాఫరింగ్ టెక్నాలజీస్ వంటి అంశాలపై కరిక్యులమ్, శిక్షణా కార్యక్రమాలను ఖచ్చితో రూపొందించి సహకారం అందిస్తుంది.

**2. సమ్మిళిత విద్య బలోపేతం కోసం**

రెండో ఒప్పందం సమ్మిళిత విద్యపై దృష్టి సారించింది. యూఎన్ఎస్‌డబ్ల్యూ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఏపీ సమగ్ర శిక్ష సంయుక్తంగా ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఆటిజం, ఇతర న్యూరోడైవర్స్ విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచడం దీని ముఖ్య ఉద్దేశం. స్పెషల్ ఎడ్యుకేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు, రాష్ట్ర విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనా వనరులను రూపొందిస్తారు.

**3. విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై పైలట్ ప్రాజెక్ట్**

మూడో ఒప్పందంలో భాగంగా ఏపీ ఉన్నత విద్యా మండలి, ఆస్ట్రేలియాకు చెందిన రీబౌండ్ డింపుల్ ప్రైవేట్ లిమిటెడ్ కలిసి రాష్ట్రంలోని ఎంపిక చేసిన విద్యాసంస్థల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టనున్నాయి. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణే దీని లక్ష్యం. ప్రత్యేకంగా రూపొందించిన వేదిక ద్వారా విద్యార్థులు తమ గోప్యతకు భంగం కలగకుండా మానసిక ఆరోగ్య సలహాలు, వర్చువల్ కౌన్సెలింగ్ సేవలను పొందవచ్చు. ఈ పైలట్ ప్రాజెక్టును ఉచితంగా అమలు చేయనున్నారు.

**4. నైపుణ్యాభివృద్ధికి డీఎల్ఎస్‌తో భాగస్వామ్యం**

నాలుగో ఒప్పందం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆస్ట్రేలియాకు చెందిన డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్ ) మధ్య కుదిరింది. వృత్తి విద్య, నైపుణ్యాభివృద్ధి, అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం కోసం ఇరు సంస్థలు కలిసి పనిచేస్తాయి. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా శిక్షణా కార్యక్రమాలను రూపొందించి, ప్రొఫెషనల్ సర్టిఫికేషన్ అందించడం దీని ప్రధాన లక్ష్యం.

ఈ ఒప్పందాలకు ముందు ఆస్ట్రేలియా ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయింది. ఏపీలో ఉన్న అవకాశాలను సీఎం వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ డా.సత్యనారాయణ్, చెన్నైలోని ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ సిలై జాకీ సహా పలువురు ఉన్నతాధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేశంలో రుతుపవనాలవింత పోకడ..

**ఒకచోట కుండపోత, మరోచోట ఉక్కపోత!**

**హైదరాబాద్**

దేశంలో నైరుతి రుతుపవనాలు విస్తరించినప్పటికీ, వాటి గమనం అసమానంగా, బలహీనంగా కొనసాగుతోంది. ఒకవైపు కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, మరోవైపు అనేక ప్రాంతాలు వర్షాల కోసం ఎదురుచూస్తున్నాయి. ఇప్పటికీ పలు ప్రాంతాల్లో వేడిమితో ఉక్కపోత పరిస్థితులు నెలకొన్నాయి. జాతీయ స్థాయిలో ఇప్పటివరకు 11 శాతం వర్షపాత లోటు నమోదైంది. ఈ పరిస్థితిని భారత వాతావరణ శాఖ (ఐఎండీ), ఇస్రో సంయుక్తంగా పంపిన ఇన్శాట్-3డీఎస్ ఉపగ్రహ చిత్రాలు స్పష్టంగా కళ్లకు కడుతున్నాయి. వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, జూన్ 4 నుంచి ఇప్పటివరకు దేశంలో 446.3 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి బదులుగా కేవలం 395.5 మిల్లీమీటర్ల వర్షపాతమే నమోదైంది. ఉపగ్రహ చిత్రాల్లో పశ్చిమ, మధ్య భారతదేశంపై దట్టమైన మేఘాలు ఆవరించి ఉండగా, గంగా-సింధు మైదాన ప్రాంతాలైన ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని చాలా ప్రాంతాల్లో ఆకాశం నిర్మలంగా కనిపిస్తోంది. ప్రస్తుతం గుజరాత్, దాని పరిసర ప్రాంతాల్లో క్రియాశీలంగా ఉన్న వాతావరణ వ్యవస్థ కారణంగా అక్కడ విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీనికి విరుద్ధంగా, వాయువ్య భారతదేశంలో రుతుపవనాల కదలికలు బలహీనంగా ఉన్నాయి. అయితే, రుతుపవన ద్రోణి ఉత్తరం వైపు కదిలే అవకాశం ఉండటంతో రాబోయే రోజుల్లో ఉత్తరాది రాష్ట్రాల్లో పరిస్థితి మెరుగుపడొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఆదివారం (ఆగస్టు 2) నుంచి ఢిల్లీ, హర్యానా, పంజాబ్, యూపీల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉంది. ఆగస్టు 3 నుంచి 5 మధ్య వర్షాలు పుంజుకుని, 40 నుంచి 70 శాతం ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు (40-100 మి.మీ.) కురవొచ్చని తెలిపింది. మరోవైపు, దక్షిణ, మధ్య రాజస్థాన్‌లో ఆది, సోమవారాల్లో భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. మొత్తం మీద, కొన్ని పశ్చిమ ప్రాంతాలు వరదలతో సతమతమవుతుండగా, ఉత్తరాది ప్రాంతాలు విస్తారమైన వర్షాల కోసం ఇంకా ఎదురుచూస్తున్నాయి.

# వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్ట్..

**ఆలూరు**

కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. టీడీపీ కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలపై అధికార వైసీపీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే బి. విరూపాక్షిని, ఆయన కుమారుడు చంద్రశేఖర్‌ను పోలీసులు శనివారం అర్ధరాత్రి అరెస్ట్ చేశారు. ఆయనతో పాటు మరో 13 మందిని కూడా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారందరినీ ఆదివారం ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట హాజరుపరిచారు.

## అసలేం జరిగింది?

చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో శనివారం రాత్రి టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాడులు, దౌర్జన్యాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. టీడీపీ కార్యకర్త శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగారు. ఎమ్మెల్యే విరూపాక్షితో సహా మొత్తం 15 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పోలీసుల కథనం ప్రకారం..

వైసీపీ నేత గిరి, టీడీపీ నేతలైన గురునాథ్, శివ, నాగరాజు మధ్య మొదలైన వాగ్వాదం ఘర్షణకు దారితీసింది. గిరి ఫోన్ చేయడంతో ఎమ్మెల్యే విరూపాక్షి సుమారు 10 కార్ల కాన్వాయ్‌తో గ్రామానికి చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలోనే ఆయన అనుచరులు టీడీపీ నేత నాగరాజు ఇంట్లోకి చొరబడి దాడికి పాల్పడ్డారు. అడ్డుకోబోయిన మహిళ సుచిత్రపై కూడా చేయి చేసుకున్నారని, మరో నేత కొండా పురుషోత్తం కారును ధ్వంసం చేశారని పోలీసులు తెలిపారు. దళిత వ్యక్తి ఇంటిపై దాడి చేసి, ఆయన భార్యపై చేయి చేసుకున్న ఘటన కావడంతోనే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు వివరించారు.


## అక్రమ అరెస్ట్ అంటున్న వైసీపీ

అయితే, ఈ అరెస్టును వైసీపీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇది కక్షపూరితమైన, అక్రమ అరెస్ట్ అని ఆరోపించారు. తమ పార్టీ నేత గిరి ఇంటిపై టీడీపీ నాయకులే మొదట దాడికి ప్రయత్నించగా, ఎమ్మెల్యే విరూపాక్షి అక్కడికి విచారణకు వెళ్లారని తెలిపారు. ఆ సమయంలో టీడీపీ కార్యకర్తలు రాళ్లు రువ్వడంతో ఎమ్మెల్యే సోదరుడు శ్రీరామకు గాయాలయ్యాయని చెప్పారు. తాము ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు, అర్ధరాత్రి ఎమ్మెల్యేను, ఆయన కుమారుడిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే ఇంటిలోని సీసీటీవీ హార్డ్ డిస్క్‌లను కూడా పోలీసులు తీసుకెళ్లారని వారు పేర్కొన్నారు.

## ఫ్యాక్ట్ చెక్ తో బదులిచ్చిన ఏపీ ప్రభుత్వం

ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అక్రమ అరెస్టు అంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యం అని ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ప్రకటన విడుదల చేసింది. "ఎస్సీ వర్గానికి చెందిన ఒక వ్యక్తి ఇంటిపై దాడి చేసి అతని భార్య పై దౌర్జన్యం చేసి ఆమె వస్త్రాలు చించిన కేసులో ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు అయ్యారు. వాస్తవం ఏమిటంటే.. ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో ఒక పార్టీ నాయకుడు గిరి (యాదవ్), మరొక పార్టీ నాయకులైన గురునాథ్ (యాదవ్), శివ, నాగరాజు (ఎస్సీ మాదిగ) లను అసభ్య పదజాలంతో మాట్లాడారు. ఎందుకు అలా మాట్లాడావని నాగరాజు ప్రశ్నించినందుకు గిరి ఎమ్మెల్యే విరూపాక్షికి ఫోన్ చేయగా, ఆయన తన అనుచరులతో కలిసి సుమారు 10 కార్లలో అక్కడకు చేరుకున్నారు. వారు నాగరాజు ఇంటిలోకి దౌర్జన్యంగా చొరబడి, ఎమ్మెల్యే సమక్షంలోనే ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేశారు. ఈ దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన నాగరాజు భార్య సుచిత్రపై చేయిచేసుకుని ఆమె నైటీని చింపేశారు. అలాగే వారిని వారించబోయిన రాజశేఖర్, నాగరాజు అన్నపై కూడా విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ విషయం తెలుసుకుని పరామర్శించడానికి వచ్చిన స్థానిక నాయకుడు కొండా పురుషోత్తం కారును ధ్వంసం చేశారు. ఈ ఘటనలో గాయపడిన బాధితులను చికిత్స నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. జరిగింది ఇది కాగా అక్రమంగా పోలీసులు అరెస్టు చేసినట్లు ప్రచారం చేయడం సబబు కాదు" అని ఏపీ ఫ్యాక్ట్ చెక్ వివరించింది. కాగా, ఈ అరెస్టులతో ఆలూరు నియోజకవర్గంలో అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ మధ్య రాజకీయ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు.

## ప్రజలు ఎన్నుకున్న విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా?: జగన్



రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, 'నారాసుర పాలన'లో అరాచకం పరాకాష్ఠకు చేరిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దాడి చేసిన అధికార పార్టీ వారికి రక్షణ కల్పిస్తూ, బాధితులైన ప్రతిపక్ష నేతలపైనే హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యమా, పోలీస్ రాజ్యమా లేక జంగిల్ రాజ్యమా అని ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు.

# ఉద్యమకారులకు సరైన గౌరవం దక్కాలి

● బీఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు బాబురావు


ఖమ్మం /నేలకొండపల్లి/ ఆగష్టు2/(పీపుల్స్ న్యూస్ )
ఉద్యమకారులకు సరైన గౌరవం దక్కాలని నేలకొండపల్లి బీఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు బాబురావు కోరారు.
1969 నుంచి నేటి వరకు తెలంగాణ ఉద్యమంలో అనేక ప్రజాసంఘాలు పనిచేశాయి. అవి ప్రజలను కూడగట్టి, ఉద్యమాన్ని సజీవంగా నిలబెట్టాయి. త్యాగాలు చేశాయి. నెత్తురు ధారపోశాయి. ఈ పునాదిపై నిర్మాణమైన రాజకీయ పార్టీలు ఓట్లు దండుకుంటున్నాయి. రాష్ట్ర సాధన ఉద్యమంలో ఇంతటి పాత్ర నిర్వహించిన ప్రజా సంఘాల చరిత్రను విస్మరించి దశాబ్దకాలం పాలించిన కేసీఆర్ గానీ, రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న రేవంత్రెడ్డి ప్రభుత్వం గానీ ఉద్యమకారులకు దక్కాల్సిన గౌరవాన్ని ఇవ్వలేదు. ఇంకా కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ వారిని అవమానపరచటం శోచనీయం. ప్రతి సందర్భంలో పోరాడే శక్తులు కనుమరుగైనట్లే తెలంగాణ ఉద్యమంలో కూడా ఉద్యమకారులకు పార్లమెంటరీ పార్టీలు అన్యాయం చేశాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం కూడా అవే పరిస్థితులు నికార్సయిన ఉద్యమకాం ౕలకు ఎదురవు తున్నాయి. ఈ పరిణామాలతో తెలంగాణ ఉద్యమకారుల చరిత్ర కనుమరుగు చేసే ప్రమాదం ఉంది. తెలంగాణ ఉద్యమకారులు అప్రమత్తంగా ఉంటూ సమగ్ర తెలంగాణ చరిత్రను నిర్మాణం చేసే బాధ్యతను తీసుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ముందు తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కమిటీ పలు న్యాయమైన డిమాండ్లను ఉంచుతున్నది. అవి- 1) తెలంగాణ ఉద్యమ నేపథ్యాన్ని, మూడు దశల తెలంగాణ ఉద్యమకారుల చరిత్రను రికార్డు చేయాలి. 2) ప్రజాస్వామిక తెలంగాణ ఆకాంక్షతో అమరత్వం పొందిన ఉద్యమ అమరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. వీరి సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటుచేయాలి. 3) తెలంగాణ ప్రజాఫ్రంట్ మాజీ అధ్యక్షులు ఆకుల భూమయ్య హత్యకు కారణమైన వారిని గుర్తించి, శిక్షించాలి. 4) ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షకు బలమైన ఊతం అందించిన వరంగల్ డిక్లరేషన్ సభలో ప్రవేశపెట్టిన అంశాలు అమ లయ్యేలా చూడాలి. 5) ఉద్యమంలో అమరత్వం పొందిన వారి స్మారక స్థూపాలను ప్రభుత్వమే అధికారికంగా నెలకొల్పాలి. 6) తెలంగాణ పోరాటంలో విద్యార్థి, ఉద్యమ కారులపై నమోదైన 'ఊపా' తదితర కేసులను వెంటనే ఎత్తివేయాలి. 'ఎన్ఐఏ' తరహా దాడులను అరికట్టి రాజకీయ ఖైదీల విడుదలకు ప్రభుత్వం పూనుకోవాలి. 7) తొలితరం ఉద్యమ శిఖరం, తెలంగాణకు దీపస్తంభం వంటి వరవరరావుని తెలంగాణకు తీసుకు వచ్చేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. 8) అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలలో అమరవీరుల స్మారక స్థూపాలను నిర్మించి అధికారికంగా శ్రద్ధాంజలి ఘటించాలి. 9) విభజనను వ్యతిరేకించిన వ్యక్తుల గుర్తులను తెలంగాణలో తొలగించాలి. 10) తెలంగాణ భాషను, సంస్కృతి సంప్రదాయా లను కాపా డాలి. తెలంగాణ అస్తిత్వానికి భంగం వాటిల్లకుండా చూడాలి.



# నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీలో 06వ వార్డులో స్తంభించిన డ్రైనేజీ వ్యవస్థ.

- పట్టించుకోని సార్లు
- ఏడికాడ బంద్ అయిన డ్రైనేజీ.
- బజార్లకొత్తున్న మురికి నీళ్లు
- జర అధికారులు డ్రైనేజీ పై నజర్ పెట్టాలె





ఖమ్మం /నేలకొండపల్లి/ఆగష్టు02/(పీపుల్స్ న్యూస్)
నేలకొండపల్లి 06వ వార్డు డ్రైనేజీలు చెత్త తోటి మురికి నీళ్లతోటి నిండి డ్రైనేజీ నీళ్లన్నీ పబ్లిక్ నడిచే రోడ్డుపై పొర్లిపారుతున్నయ్ గీ తోవ్వ కెళ్లి ఆఫీసర్లు రాజకీయం సార్లు, పేరెల్లిన ఆసాములు నడుత్తనే ఉన్నరు గానీ, ఇసుమశీతైనా గీ వీళ్ళకి ఏర్పడతలేదు గీ మురికి నాళా నుంచెల్లి మురుగు దుర్గంధం , చెడు దోమలు, జనావాసంలోకి వ్యాప్తి చెందుతుంది గీ వానాకాలం లో ప్రజలకు మలేరియా డెంగీ సీజనల్ బీమార్లు వచ్చే ప్రమాదం ఉంది గందుకని అధికారులు స్పందించి తక్షణమే స్తంభించిన డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని వార్డు ప్రజలు వాపోతున్నరు.


# తెలంగాణ కాంగ్రెస్ యువ నాయకుడు పటోళ్ల నాగిరెడ్డికి ఘన సత్కారం

● రాజీవ్ గాంధీ ఎక్సలెన్సీ అవార్డు, సువర్ణ కంకణం, గోల్డ్ మెడల్‌తో సన్మానం



బాలానగర్ ఆగస్టు 02 ( పీపుల్స్ న్యూస్)
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ పరిధిలో సికింద్రాబాద్ పరిధిలో సామాజిక, సాంస్కృతిక రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న లలిత కళా సమాఖ్య సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ ప్రతి సంవత్సరం దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన విశిష్ట వ్యక్తులను గుర్తించి ప్రతిష్ఠాత్మక అవార్డులతో సత్కరించడం ఆనవాయితీగా కొనసాగిస్తోంది. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో తెలంగాణకు చెందిన యువ కాంగ్రెస్ నాయకుడు పి. నాగిరెడ్డి విశిష్ట గౌరవాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని హరిహర కళాభవన్ వేదికగా ఆదివారం ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో పి. నాగిరెడ్డికి "రాజీవ్ గాంధీ ఎక్సలెన్సీ అవార్డు" బిరుదుతో పాటు సువర్ణ కంకణం మరియు గోల్డ్ మెడల్ ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండి, పేదలు, నిరుపేదలు, యువత, మహిళలు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ విశేష సేవలు అందిస్తున్న పి. నాగిరెడ్డి సేవలను గుర్తించిన లలిత కళా సమాఖ్య ఈ గౌరవాన్ని ప్రదానం చేసింది. వివిధ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందడంతో పాటు అనేక మంది ప్రముఖుల ప్రశంసలు కూడా ఆయన అందుకున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డును స్వీకరించిన పి. నాగిరెడ్డి మాట్లాడుతూ, తనకు లభించిన ఈ గౌరవం వ్యక్తిగత విజయంగా కాకుండా తనతో కలిసి సామాజిక సేవలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవనే లక్ష్యంగా మరింత అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు. అవార్డు అందుకున్న పి. నాగిరెడ్డికి కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. సంజీవరావు, హరిహర క్షేత్ర దేవస్థానం కమిటీ సభ్యులు జి. భిక్షపతి గౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొని పి. నాగిరెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఈ అవార్డుల ప్రదానోత్సవం సామాజిక సేవకు గుర్తింపుగా నిలవడంతో పాటు, సేవా భావంతో ముందుకు సాగుతున్న వ్యక్తులకు మరింత ప్రేరణనిచ్చే కార్యక్రమంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# బాలానగర్‌లో విషాదం.. లారీ చక్రాల కింద పడి ఆరేళ్ల చిన్నారి మృతి



బాలానగర్ ఆగస్టు 02 ( పీపుల్స్ న్యూస్)
సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మనగర్ ఫేజ్-1లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరేళ్ల చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రామంతాపూర్‌కు చెందిన శ్రీమతి బిట్ల రేఖ (37) పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతురాలు బిట్ల వేదాంశిక (6). ప్రస్తుతం ఆమె కుటుంబం పద్మనగర్ ఫేజ్-1లోని పాపయ్య యాదవ్ నగర్‌లో నివాసం ఉంటోంది. ఫిర్యాదు మేరకు, చిన్నారి తన మామతో కలిసి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా, అదే సమయంలో ఒక లారీతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో చిన్నారి ద్విచక్ర వాహనం నుంచి కిందపడగా, దురదృష్టవశాత్తు లారీ చక్రాల కింద చిక్కుకుని తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. చిన్నారి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం, ద్విచక్ర వాహనం ప్రయాణ పరిస్థితులు, ప్రమాదం ఎలా జరిగిందనే అంశాలపై సీసీటీవీ దృశ్యాలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా విచారణ కొనసాగిస్తున్నారు.
ఈ విషాద ఘటనతో పద్మనగర్ ఫేజ్-1 ప్రాంతంలో శోకసంద్రం నెలకొంది. చిన్నారి అకాల మరణం కుటుంబ సభ్యులను, స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. రోడ్లపై ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ముఖ్యంగా చిన్నారులను ద్విచక్ర వాహనాలపై తీసుకెళ్లేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# 18 ఏళ్ల శ్రమకు ఇదేనా ప్రతిఫలం ఎంటిఎ ఆర్ యాజమాన్యంపై కార్మికుల ఆగ్రహం

● కంపెనీ అభివృద్ధికి మేమే బలమైన పునాది మేమె
● మా హక్కుల సాధన కోసమే ఈ పోరాటం అంటూ కార్మికుల స్పష్టీకరణ



బాలానగర్ ఆగస్టు 02 ( పీపుల్స్ న్యూస్)
కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని ఎం టి ఎ ఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఇ ఓ యు పరిశ్రమలో పనిచేస్తున్న ఫిక్స్ టర్మ్ కార్మికుల ఆందోళన నాలుగో రోజుకు చేరుకుంది. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ స్టేట్ ఫిక్స్ టర్మ్ అండ్ నాన్ రెగ్యులర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశ్రమలో కొందరు కార్మికులు 18 సంవత్సరాలుగా నిరంతరం పనిచేస్తున్నప్పటికీ ఫిక్స్ టర్మ్ పేరుతో వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించకుండా యాజమాన్యం శ్రమ దోపిడీకి పాల్పడుతోందని అన్నారు. పదేళ్లకు పైగా సేవలందించిన కార్మికులను కూడా పర్మినెంట్ చేయకుండా పని భారం పెంచుతూ, వేతనాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. బోనస్ చట్టం ప్రకారం ఇవ్వాల్సిన బోనస్‌ను కూడా చెల్లించకుండా కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని, పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా ఉత్పత్తిలో పనిచేస్తున్న ఫిక్స్ టర్మ్ కార్మికులకు "సమాన పనికి సమాన వేతనం" ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆరోపించారు. అదనపు పని చేయించుకుని చట్టప్రకారం డబుల్ వేతనం ఇవ్వాల్సిన చోట సింగిల్ వేతనం మాత్రమే చెల్లిస్తూ, పని ప్రదేశాల్లో వేధింపులు, ఒత్తిళ్లు పెంచుతున్నారని తెలిపారు. అయితే, తాము కంపెనీకి వ్యతిరేకులు కాదని, ఉత్పత్తికి (ప్రొడక్షన్‌కు) కూడా ఎలాంటి ఆటంకం కలిగించాలని కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. ఎం టి ఎ ఆర్ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందాలని కార్మికులందరూ కోరుకుంటున్నారని, ఆ అభివృద్ధికి తమ చెమట, శ్రమ, అంకితభావంతో ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్న కార్మికులకు న్యాయం జరగాలన్నదే తమ పోరాటం ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ఆందోళన కంపెనీకి వ్యతిరేకంగా కాదు... కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసమే అని స్పష్టం చేశారు. ఈరోజు పరిశ్రమ ఈ స్థాయికి ఎదగడానికి కార్మికుల కష్టం, నైపుణ్యం, త్యాగమే ప్రధాన కారణమని, అలాంటి కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. గత నాలుగు రోజులుగా కార్మికులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ యాజమాన్యం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయడం, సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం, చట్టబద్ధమైన బోనస్ చెల్లించడం, అదనపు పనికి డబుల్ వేతనం ఇవ్వడం, పని ప్రదేశాల్లో వేధింపులకు ముగింపు పలకడం వంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కార్మిక సంఘాలతో కలిసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా కార్యదర్శి అశోక్, కీలుకాని లక్ష్మణ్, సహాయ కార్యదర్శి రాజశేఖర్, లింగస్వామి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఉమామహేష్, స్వామి, హరినాథ్, కార్మిక నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మోసిస్, సింహాచలం, పరమేశ్, లక్ష్మణ్ పాల్గొని కార్మికుల పోరాటానికి సంఘీభావం తెలిపారు.

తెలంగాణ కాంగ్రెస్ యువ నాయకుడు పటోళ్ల నాగిరెడ్డికి ఘన సత్కారం

-- రాజీవ్ గాంధీ ఎక్సలెన్సీ అవార్డు, సువర్ణ కంకణం, గోల్డ్ మెడల్‌తో సన్మానం


బాలానగర్ ఆగస్టు 02 ( పీపుల్స్ న్యూస్)
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ పరిధిలో సికింద్రాబాద్ పరిధిలో సామాజిక, సాంస్కృతిక రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న లలిత కళా సమాఖ్య సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ ప్రతి సంవత్సరం దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన విశిష్ట వ్యక్తులను గుర్తించి ప్రతిష్ఠాత్మక అవార్డులతో సత్కరించడం ఆనవాయితీగా కొనసాగిస్తోంది. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో తెలంగాణకు చెందిన యువ కాంగ్రెస్ నాయకుడు పి. నాగిరెడ్డి విశిష్ట గౌరవాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని హరిహర కళాభవన్ వేదికగా ఆదివారం ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో పి. నాగిరెడ్డికి "రాజీవ్ గాంధీ ఎక్సలెన్సీ అవార్డు" బిరుదుతో పాటు సువర్ణ కంకణం మరియు గోల్డ్ మెడల్ ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండి, పేదలు, నిరుపేదలు, యువత, మహిళలు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ విశేష సేవలు అందిస్తున్న పి. నాగిరెడ్డి సేవలను గుర్తించిన లలిత కళా సమాఖ్య ఈ గౌరవాన్ని ప్రదానం చేసింది. వివిధ సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందడంతో పాటు అనేక మంది ప్రముఖుల ప్రశంసలు కూడా ఆయన అందుకున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డును స్వీకరించిన పి. నాగిరెడ్డి మాట్లాడుతూ, తనకు లభించిన ఈ గౌరవం వ్యక్తిగత విజయంగా కాకుండా తనతో కలిసి సామాజిక సేవలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవనే లక్ష్యంగా మరింత అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు. అవార్డు అందుకున్న పి. నాగిరెడ్డికి కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. సంజీవరావు, హరిహర క్షేత్ర దేవస్థానం కమిటీ సభ్యులు జి. భిక్షపతి గౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొని పి. నాగిరెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఈ అవార్డుల ప్రదానోత్సవం సామాజిక సేవకు గుర్తింపుగా నిలవడంతో పాటు, సేవా భావంతో ముందుకు సాగుతున్న వ్యక్తులకు మరింత ప్రేరణనిచ్చే కార్యక్రమంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## అధికారులకు ATM గా మారుతున్న

# అక్రమ నిర్మాణాలు.! ?

- రవి నారాయణ రెడ్డి నగర్ ఫేజ్-2లో అక్రమ నిర్మాణం.
- గాజులరామారం సర్కిల్-57లో అక్రమ నిర్మాణాల దందా?





**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 2 (పీపుల్స్ న్యూస్)**

గాజులరామారం సర్కిల్–57 పరిధిలో ఉన్న రవి నారాయణ రెడ్డి నగర్ ఫేజ్–2 ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరుగుతున్నాయన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. నిర్మాణ అనుమతులు లేకుండా, భవన నిర్మాణ నిబంధనలను పట్టించుకోకుండా కొందరు నిర్మాణదారులు యథేచ్ఛగా బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, ఈ ప్రాంతంలో అనేక నిర్మాణాలు సంబంధిత అధికారుల అనుమతులు లేకుండానే కొనసాగుతున్నప్పటికీ, వాటిని అడ్డుకోవాల్సిన అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదని వారు చెబుతున్నారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న విషయం అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కొందరు అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన స్థానంలో అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటూ వాటికి పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో భవన నిర్మాణ నిబంధనలు పూర్తిగా ఉల్లంఘనకు గురవుతున్నాయని, ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటోందని స్థానికులు అంటున్నారు. నగరంలో అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నప్పటికీ, గాజులరామారం సర్కిల్–57 పరిధిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. కొంతమంది నిర్మాణదారులు అధికారుల మౌనాన్ని ఆసరాగా చేసుకుని ఎలాంటి భయం లేకుండా నిర్మాణాలు కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

**మౌలిక వసతులపై పెను ప్రమాదం.. !**

ఈ అక్రమ నిర్మాణాల కారణంగా భవిష్యత్తులో రహదారులు ఇరుకుగా మారే అవకాశం ఉందని, డ్రైనేజీ, పార్కింగ్, మురుగు నీటి పారుదల వంటి మౌలిక వసతులపై తీవ్ర ప్రభావం పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన భవనాలు ప్రజల భద్రతకు కూడా ముప్పుగా మారే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే అతి తక్కువ స్థలంలోనే ఐదు ఆరు అంతస్తులు నిర్మాణం చేయడం వలన అనేక




ప్రమాదాలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని ప్రజలు గుర్తు చేస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యం వలన ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండిపడుతుండగా... అధికారులు మాత్రం అడ్డగోలుగా దోచుకుంటున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ ప్రాంతంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ప్రతి నిర్మాణానికి సంబంధించిన అనుమతులను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలు జరిగి ఉంటే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, నిర్లక్ష్యం వహించిన లేదా అక్రమాలకు సహకరించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల పాత్రపై కూడా సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# గద్దర్ మూడో వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ



**జవహర్ నగర్,ఆగస్టు 2 (పీపుల్స్ న్యూస్):** ఆగస్టు 6న రవీంద్ర భారతిలో జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గద్దర్ కుమారుడు సూర్యం,రాష్ట్ర కాంగ్రెస్ దళిత విభాగం వైస్ చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ లు కోరారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ మూడవ వర్ధంతి సందర్భంగా జవహర్నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గద్దర్ కుమారుడు సూర్యం,రాష్ట్ర కాంగ్రెస్ దళిత విభాగం వైస్ చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హజరై గద్దర్ మూడో వర్ధంతి సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పసుపులేటి వీరభాస్కరరావు కళాకారులు గడ్డం గిరి, యాదగిరి, బిఎస్పి కృష్ణ, బిక్షు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు

- రెండు రోజుల్లో 485 మంది వాహనదారులు పట్టివేత!

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 2 (పీపుల్స్ న్యూస్) :**

రోడ్డు భద్రతను పెంపొందించే లక్ష్యంతో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ముమ్మర చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రెండు రోజుల పాటు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన మొత్తం (485) మంది డ్రైవర్లపై కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీలలో టూ–వీలర్ రైడర్లు: (381) మంది, త్రీ–వీలర్ డ్రైవర్లు: (45) మంది, ఫోర్–వీలర్ మరియు ఇతర వాహనదారులు: (59) మంది, 30–50 మధ్య: (103) కేసులు, 51–100 మధ్య: (226) కేసులు, 101–150 మధ్య: (84) కేసులు, 151–200 మధ్య: (36) కేసులు, 201–250 మధ్య: (16) కేసులు, 251–300 మధ్య: (12) కేసులు, 300 అంతకంటే ఎక్కువ: (8) కేసులు నమోదు చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపే ఉల్లంఘనలపై ఎట్టి పరిస్థితుల్లోనూ జీరో టాలరెన్స్ విధానం అమలులో ఉంటుందని, ఈ ప్రత్యేక డ్రైవ్ నిరంతరం కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు ప్రయాణికులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# స్నేహం కన్నా గొప్పది లేదు.. జీవితాంతం నిలిచే ఆత్మీయబంధం




**రాయపోల్, ఆగస్టు 02:** జీవితంలో స్నేహం కన్నా గొప్పది మరొకటి లేదని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ (ఎఅ,) అన్నారు. ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం రామారం, సయ్యద్ నగర్ తదితర గ్రామాల్లో పర్యటించిన ఆయన తన చిన్ననాటి స్నేహితులను పలకరించి వారికి శాలువాతో సన్మానించారు.చిన్ననాటి స్నేహితులను కలిసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ..స్నేహం అనేది రక్తసంబంధంకాదని.. కానీ జీవితాంతం నిలిచే ఆత్మీయబంధమని పేర్కొన్నారు.మన సంతోషంలో నవ్వుతూ, కష్టాల్లో అండగా నిలుస్తూ, ప్రతి అడుగులో తోడుగా ఉండేవారే నిజమైన స్నేహితులని ఆయన అన్నారు.మానవ జీవితాన్ని అందంగా మార్చిన ప్రతి స్నేహితుడికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు మాజీ ఎమ్మెల్సీ. స్నేహితులంటే తనకు ఎంతో ప్రాణమని. స్నేహితులు ఆపదల ఉంటే రాత్రింబవళ్లు అందుబాటులో ఉండి సేవ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సీనియర్ నాయకులు గంప మహేందర్, సికిందర్, దౌల్తాబాద్.. రాయపోల్ ఉమ్మడి మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకింది మంజూరు, ఫారుక్ హుస్సేన్ స్నేహితులు పాల్గొన్నారు

# సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ డ డ్రైవ్‌లో 333 మందిపై కేసులు నమోదు

**సైబరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ఆగస్టు 2 (పీపుల్స్ న్యూస్) :**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఎడిసీపి అడ్మి న్, జి నరేందర్ అన్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 333 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.269 ద్విచక్ర వాహనదారులు,11 ఆటోలు,51 కార్లు, 02 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---262 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, –50 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, –21 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా



విధించే అవకాశం ఉంది.గత వారం లో232 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.03 మందికి జరిమానా, జైలు శిక్ష, 06 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,223 మందికి జరి మానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# బీహెచ్ఈఎల్‌లో ఘనంగా బెస్త గంగపుత్ర సంఘం బోనాల వేడుకలు

**- పాల్గొన్న భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి**







**రామచంద్రాపురం, ఆగస్ట్ 02:**
ఆషాఢ మాస బోనాల మహోత్సవాల సందర్భంగా రామచంద్రాపురం పరిధిలోని బీహెచ్ఈఎల్‌లో బెస్త గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె సంఘ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం బెస్త గంగపుత్ర సంఘం సభ్యులు సంప్రదాయబద్ధంగా బోనాల ఊరేగింపు నిర్వహించి, బీహెచ్ఈఎల్ పెద్దమ్మ తల్లి ఆలయానికి బయలుదేరారు. అమ్మవారిని దర్శించుకుని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బెస్త గంగపుత్ర సంఘం సభ్యులు రాజ్‌కుమార్, కిరణ్‌కుమార్, కృష్ణారావు, మదన్, ప్రవీణ్, శ్రీధర్‌తో పాటు భక్తులు, స్థానిక ప్రజలు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆందోల్ నియోజకవర్గానికి రూ.19.15 కోట్లతో 9 బీటీ రోడ్లు మంజూరు

**- మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవతో అభివృద్ధికి మరో కీలక అడుగు**

**మెదక్ టుడే న్యూస్. 2**
ఆందోల్: ఆందోల్ నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడిందని వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ ఈ. రాంబాయి తెలిపారు. మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు రూ.19.15 కోట్ల అంచనా వ్యయంతో 9 బీటీ రోడ్లు మంజూరు కావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.మొత్తం 22.50 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో గ్రామాలు, తండాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఈ రోడ్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవతో ఆందోల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడం అభినందనీయమని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని సర్పంచ్ ఈ. రాంబాయి అన్నారు. రోడ్ల నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి నాణ్యతతో పూర్తి చేయాలని ఆమె కోరారు.ఆందోల్ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి దామోదర్ రాజనర్సింహ చేస్తున్న కృషికి వెంకటాపూర్ గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ ఈ. రాంబాయి కృతజ్ఞతలు తెలిపారు.




# బరువు పెరుగుతామనే భయం ఉందా.

బరువు పెరుగుతామనే భయంతో చాలామంది కొన్ని ఆహారాలను పూర్తిగా దూరం పెడుతుంటారు. అయితే అన్ని ఆహారాలు ఒకేలా ఉండవు. జీరో కేలరీ ఆహారాలు అంటూ ఏవీ లేకపోయినా, కొన్ని ఆహారాల్లో పీచు (ఫైబర్), ప్రోటీన్ ఎక్కువగా ఉండటం వల్ల అవి ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. దీంతో ఆకలి తగ్గి, మొత్తంగా తీసుకునే కేలరీల పరిమాణం కూడా తగ్గుతుంది. అంతేకాకుండా ఇవి శరీరానికి అవసరమైన అనేక పోషకాలను కూడా అందిస్తాయి. ఉడికించిన బంగాళాదుంపలను చాలామంది అధిక కార్బోహైడ్రేట్లు ఉన్నాయని దూరం పెడతారు. కానీ ఉడికించిన బంగాళాదుంపలు పోషకాలు సమృద్ధిగా ఉండే ఆహారం. ఇవి ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగించే ఆహారాల్లో అగ్రస్థానంలో ఉంటాయి. ఇందులో ఉండే రెసిస్టెంట్ స్టార్చ్ కరిగే పీచు మాదిరిగా పనిచేసి ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఉడికించిన బంగాళాదుంపలను చల్లార్చి మళ్లీ వేడి చేసి తింటే రెసిస్టెంట్ స్టార్చ్ పరిమాణం పెరిగి మరింత ప్రయోజనం కలిగించే అవకాశం ఉంటుంది.కోడిగుడ్లు, చేపలు..గుడ్లు శరీరానికి అవసరమైన దాదాపు అన్ని కీలక పోషకాలను అందించే ఆహారం. ఒక గుడ్డులోని ప్రోటీన్‌లో సగం వరకు ఉన్నట్లు గుర్తించారు. చేపల్లో ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు, అధిక నాణ్యత కలిగిన ప్రోటీన్లు సమృద్ధిగా సహాయపడతాయి. సంతృప్తిని కలిగించే ఆహారాల జాబితాలో చేపలు ఇతర ప్రోటీన్ ఆహారాల కంటే మెరుగైన స్థానం పొందాయి. ఒక పూట చేపలు తిన్నవారు తర్వాతి భోజనంలో తక్కువ కేలరీలు తీసుకున్నట్లు అధ్యయనాలు సూచించాయి. పనీర్‌లో కేలరీలు తక్కువగా ఉండగా ప్రోటీన్, కాల్షియం, విటమిన్ బి, ఫాస్ఫరస్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఆకలిని నియంత్రించే సామర్థ్యంలో పనీర్ కూడా గుడ్లతో సమానంగా పనిచేస్తుందని పరిశోధనలు పేర్కొన్నాయి.

# భాగ్యనగరంలో ఆషాఢ బోనాల పండుగకు ఘనమైన చారిత్రక నేపథ్యం ఉంది

**- హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్**









**హైదరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ఆగస్టు 2 (పీపుల్స్ న్యూస్) :**
భాగ్యనగరంలో ఆషాఢ బోనాల పండుగకు ఘనమైన చారిత్రక నేపథ్యం ఉందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ అన్నారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ ఆదివారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయన, అమ్మవారికి పట్టువస్త్రాలు, బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నగర సీపీ సజ్జనర్ మీడియాతో మాట్లాడుతూ.... ప్రస్తుతం నగరవ్యాప్తంగా ఉత్సవాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే గోల్కొండ, బల్కంపేట బోనాల జాతరలు ప్రశాంతంగా ముగియగా, ప్రస్తుతం శ్రీ ఉజ్జయిని మహంకాళి, లాల్‌దర్వాజా అమ్మవార్ల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని వివరించారు. భక్తుల భద్రత, రక్షణే ధ్యేయంగా హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖ పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు.ఉజ్జయిని మహంకాళి బోనాల వేడుకలకు దాదాపు 2,500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో ఏటా పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని తొలిసారిగా ఏఐ ఆధారిత క్రౌడ్ మేనేజ్‌మెంట్, నిఘా వ్యవస్థను మహంకాళి ఆలయం వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అత్యాధునిక ఏఐ వ్యవస్థ ద్వారా ఆలయ పరిసరాల్లోని సీసీటీవీ కెమెరాలతో ముఖాలను విశ్లేషించే 'ఫేషియల్ రికగ్నిషన్' సాంకేతికతను ఉపయోగిస్తున్నామన్నారు. దీనివల్ల పాత నేరస్థులు, గొలుసు దొంగలు, జేబుదొంగలను తక్షణమే గుర్తించి అప్రమత్తమయ్యే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. అలాగే ఆలయంలోకి వచ్చే, వెళ్లే భక్తుల సంఖ్యను క్యూ మేనేజ్‌మెంట్ ద్వారా కచ్చితంగా లెక్కిస్తామని పేర్కొన్నారు. ఆలయం లోపల వివిధ విభాగాలు, క్యూలైన్లలో భక్తుల రద్దీ సాంద్రతను 'థ్రెషోల్డ్ మ్యాపింగ్' ద్వారా నిరంతరం విశ్లేషిస్తూ, పరిమితికి మించి రద్దీ పెరిగితే ముందస్తు చర్యల ద్వారా తొక్కిసలాటలు జరగకుండా నివారిస్తామని స్పష్టం చేశారు. బోనాల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా దేవాదాయ శాఖ, జీహెచ్ఎంసీ, తదితర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుంటున్నామని వివరించారు. భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకోవాలని, జాతర విజయవంతంగా పూర్తయ్యేలా పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి, ట్రాఫిక్-1 డీసీపీ అవినాశ్ కుమార్, అదనపు డీసీపీ నర్సయ్య, ఏసీపీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ షెడ్డుకు అధికారుల అండ?

**●గాజులరామారం సర్కిల్-57లో అనుమతులు లేకుండానే నిర్మాణం జరుగుతోందని ఆరోపణలు.**

స్థానికుల కథనం ప్రకారం, ఈ అక్రమ నిర్మాణంపై పలుమార్లు జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినా ఇప్పటివరకు స్పందన లేకపోయిందని అంటున్నారు. నిర్మాణాన్ని నిలిపివేయాల్సిన అధికారులు నిర్మాణాలు కొనసాగితే భవిష్యత్తులో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారకముందే అక్రమ నిర్మాణాలను





**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 2 (పీపుల్స్ న్యూస్**
గాజులరామారం సర్కిల్-57 పరిధిలో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే ఓ భారీ షెడ్ నిర్మాణం కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణం జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మౌనం పాటిస్తున్నారని ఆరోపిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం వెనుక అవినీతి ఉందని కొందరు స్థానికులు ఆరోపిస్తూ, బాధ్యులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉంది. అనుమతులు లేకుండా గుర్తించి వెంటనే నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనాఈ ఘటనపై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, రెవెన్యూ శాఖ స్పందించి వాస్తవ పరిస్థితులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

సోమవారం, ఆగస్టు 03, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ముంబయి సిద్ధివినాయక ఆలయంలో ఏటా రూ.18కోట్ల విరాళాల చోరీ!



**మహారాష్ట్ర :** నవనిర్మాణ్ సేన అధినేత రాజ్ ఠాక్రే చేసిన ఆరోపణలు ఆ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ముంబయి లోని ప్రసిద్ధ సిద్ధివినాయక ఆలయంలో ఏటా దాదాపు రూ.18 కోట్ల విరాళాల సొమ్ము చోరీకి గురవుతోందని రాజ్ ఠాక్రే ఆరోపణలు చేశారు. శనివారం ఎంఎన్ఎస్ విద్యార్థి విభాగం మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల 'నీట్' పరీక్షల్లో జరిగిన అక్రమాలకు నిరసనగా ముంబయిలో జరిగిన విద్యార్థి ఆందోళనలో పాల్గొని ధైర్యసాహసాలు ప్రదర్శించిన యువ తను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్ ఠాక్రే చేసిన కామెంట్స్ సంచలనంగా మారా యి. దేశంలోని ప్రముఖ దేవాలయాల్లో జరుగ ుతున్న అక్రమాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అయోధ్యా రాముని ఆలయం చోరీ కేసుపై కూడా రాజ్ ఠాక్రే స్పందించారు. అయోధ్య రామ్ మందిరంలోనూ రూ.1,400 కోట్లు చోరీకి గురయ్యాయని ఆరోపించారు. పవిత్రమైన దేవాలయాలకు కూడా రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముంబయిలోని సిద్ధి వినాయక ఆలయంలో కూడా భారీ ఎత్తున విరాళాల చోరీ జరిగినట్లు చెప్పారు. ఈ అంశాలపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.'జన్ జీ'పై ప్రశంసలు- ఆ నటులపై విమర్శకులు'జన్ జీ' తరం చైతన్యాన్ని రాజ్ ఠాక్రే ప్రశంసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అలాగే, ప్రముఖ నటులు వివేక్ ఒబెరాయ్, ఆర్. మాధవన్‌పై తీవ్రస్థాయిలో స్పందించారు. దేశంలో గొప్ప అభివృద్ధి జరుగుతోందని, ప్రధాని నాయకత్వంపై పూర్తి నమ్మకం ఉందని ప్రకటనలు ఇచ్చే వారు విదేశాల్లో ఎందుకు ఉంటున్నారని ప్రశ్నించారు. కొందరు కళాకారులు తమ కుటుంబాలతో దుబాయ్‌లో ఉంటూ, కేవలం సినిమాల షూటింగ్‌ల కోసం ఇండియాకు వచ్చి, సంపాదించిన డబ్బుతో మళ్లీ దుబా య్ వెళ్లిపోతున్నారని ఎద్దేవా చేశారు."వేలాది మంది పారిశ్రామి ుకవేత్తలు శాశ్వతంగా విదేశాలకు వెళ్లిపోయారు. చాలామంది అక్కడి నుంచే దేశ అభివృద్ధి గురించి మాట్లాడుతుంటారు. భారత్‌పై, ఇక్కడి నాయకత్వంపై వారికి అంత నమ్మకం ఉంటే, వారు విదేశాల్లో ఎందుకు స్థిరపడ్డారు? కొందరు కళాకారులు కుటుంబంతో కలిసి దుబాయ్‌లో నివసిస్తున్నారు, పని కోసం భారతదేశానికి వచ్చి సినిమాలు చేసి, డబ్బు సంపాదించి మళ్లీ దుబాయ్ తిరిగి వెళ్తున్నారు. పైగా దేశంలో అంతా బాగుందని చెబుతున్నా రు."- రాజ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అధినేత'నీట్' పరీక్ష వివాదం అనేది విద్యార్థులు రోడ్లపైకి రావడానికి ఒక కారణం మాత్రమే అని అన్నారు. ప్రస్తుతం వాతావరణం పట్ల యువత తీవ్ర నిరాశ, ఆందోళనతో ఉన్నారని పేర్కొన్నారు. జంతర్ మంతర్ వద్ద న్యాయమైన డిమాండ్లతో ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయించిన అధికారులు, నాయకులు ఎప్పుడు క్షమాపణలు చెబుతారని నిలదీశారు.ట్రస్టీల లేఖతో బయటపడ్డ దొంగతనంరాజ్ ఠాక్రే తన ఆరోపణలకు మద్దతుగా ఒక లేఖను బహిరంగంగా చదివి వినిపించారు. సిద్ధివినాయక ఆలయానికి చెందిన ఎనిమిది మంది ట్రస్టీలు మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే రాసిన లేఖను చదివి వినిపించారు. సిద్ధవినాయక ఆలయంలో పనిచేసే కొందరు ఉద్యోగులు హుండీ నుంచి క్రమం తప్పకుండా డబ్బులు దొంగిలిస్తుండగా ఆలయ ట్రస్టీల అప్రమత్తతో పట్టుబడ్డారని తెలిపారు. ఈ చోరీ వ్యవహారం బయటపడకముందు ఆలయానికి వారానికి రూ.50 లక్షల కంటే తక్కువ విరాళాలు వచ్చేవని ఆయన పేర్కొన్నారు. దొంగతనాన్ని కనిపెట్టి అడ్డుకున్న తర్వాత వారానికి విరాళాలు ఏకంగా రూ.1.5 కోట్లకు పెరిగినట్లు చెప్పారు. ట్రస్టీల లేఖ ఆధారంగా ఏటా రూ.18 కోట్ల భారీ మొత్తం పక్కదారి పట్టిందని ఠాక్రే (శిందే స్పందించారు. వ్యవహరించిన తొమ్మిది మంది ఉద్యోగులను అరెస్టు చేశామని తెలిపారు. చట్టపరంగా వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఆలయ ట్రస్ట్ తీసుకున్న పారదర్శక చర్యల వల్లే ఆదాయం పెరిగిందని ఆయన చెప్పారు. రెండేళ్ల క్రితం రూ.114 కోట్లుగా ఉన్న ఆలయ వార్షిక ఆదాయం ప్రస్తుతం రూ.182 కోట్లకు పెరిగిందని వివరించారు.

## బీజేపీలో ఎక్కువ మంది చందా దొంగలే



**అయోధ్య:** అయోధ్యలోని రామమందిరానికి సంబంధించిన విరాళాల చోరీ ఆరోపణల వ్యవహారంలో బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది కాంగ్రెస్. ఆ పార్టీలో ఉన్నవారందరూ చందా దొంగలు కాకపోవచ్చు కానీ, ఎక్కువ మంది కచ్చితంగా అధికార పార్టీలోనే ఉన్నారని పేర్కొంది. రామమందిరంలో జరిగిన ఆ చోరీ కేవలం విరాళాలకు మాత్రమే పరిమితం కాలేదని, ఇది శిలా పూజ సమయం నుంచే మొదలైందని ఆరోపించింది. ఈ మేరకు సీనియర్ కాంగ్రెస్ నేత ప్రమోద్ తివారీ ఆదివారం పలు వ్యాఖ్యలు చేశారు."నేను స్వయంగా అవధ్ ప్రాంతానికి చెందినవాడిని. 1985 - 1990 మధ్య కాలంలో ఉత్తర్?ప్రదేశ్ ప్రభుత్వంలో పర్యటక శాఖ మంత్రిగా పనిచేశాను. రామజన్మభూమి ఉద్యమాన్ని నేను చాలా దగ్గరుండి చూశాను. బీజేపీలో ఉన్నవారందరూ చందా దొంగలు అని నేను అనడం లేదు, కానీ ఎక్కువ చందా దొంగలు మాత్రం బీజేపీలోనే ఉన్నారు."- ప్రమోద్ తివారీ, కాంగ్రెస్ నేత"రామమందిర నిర్మాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు రామ్ లల్లా హమ్ ఆయేంగే; మందిర్ వహీం బనాయేంగే' (రామలల్లా, మేము వస్తాం- అక్కడే మందిరాన్ని నిర్మిస్తాం) అనేది నినాదంగా ఉండేది. ఆ తర్వాత ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు, మందిరం ఎప్పుడు నిర్మిస్తారని నేను అడిగాను. దానికి బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడని సమా ధానం వచ్చింది" అని ఆయన చెప్పారు.'ఆలయం నిర్మించాలని బీజేపీ ఎప్పుడూ కోరుకో లేదు""కేంద్రంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు, నేను మళ్లీ అదే ప్రశ్న అడిగా ను. అప్పుడు 'ప్రస్తుతానికి వేచి చూడండి' అని సమాధానం వచ్చింది. అసలు నిజం ఏమిటంటే - అయోధ్యలో రామమందిరం నిర్మించాలని బీజేపీ ఎప్పుడూ కోరుకోలేదు. కేవలం రామమందిర సమస్యను సజీవంగా ఉంచాలని మాత్రమే భావించింది" అని ఆరోపించారు. మరో నిజమేమిటంటే బీజేపీ రామమందిరాన్ని నిర్మించలేదని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిర్మాణం జరిగిందని అన్నా రు. అయితే రామమందిర నిర్మాణ సమయంలోనే లోక్‌సభ ఎన్నికలు జరిగాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మందిరం కంటే ఎన్నికలే ముఖ్యమయ్యాయని ఆరోపించారు. ఫలితంగా, ఆయన అసంపూర్తిగా ఉన్న మందిరానికి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారని, ఇది అశుభకరమైన చర్య అంటూ ఆయన అభిప్రాయపడ్డారు. అసలు పూజా కార్యక్రమాలను శంకరాచార్యులే నిర్వ హించి ఉండాల్సింది, వారిని ఆ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆహ్వానించలేదని ఆయన అన్నారు.

## మాజీ ఎంపీని పార్టీ నుంచి బహిష్కరించిన బీఎస్పీ చీఫ్ మాయావతి




**న్యూ ఢిల్లీ :** రాజ్యసభ మాజీ ఎంపీ అశోక్ సిద్ధార్థ్‌ను బీఎస్పీ అధినేత్రి మాయవతి పార్టీ నుంచి ఆదివారం బహిష్కరించారు. పార్టీ కోఆర్డినేటర్ రణధీర్ సింగ్ బేనీవాల్‌పై కూడా బహిష్కరణ వేటు వేశారు. పార్టీ మార్గదర్శకాలను పలుమార్లు ఉల్లంఘించడం, క్రమశిక్షణారాహిత్యం కారణాలతో వారిని తొలగించారు. ఎక్స్ వేదికగా బీఎస్పీ అధినేత్రి ఈ విషయాలను వెల్లడించారు.సిద్ధార్థ్‌ను గతంలో ఒకసారి బహిష్కరించిన విషయాన్ని బీఎస్పీ చీఫ్ మాయావతి ఎక్స్ వేదికగా వెల్లడించారు. మహారాష్ట్ర అసెంబ్లీలో టికెట్ పంపిణీ విషయంలో రాష్ట్ర పార్టీ ప్రెసిడెంట్‌తో సమన్వయం చేసుకోనందుకు బహిష్కరించామని చెప్పారు. మరోసారి ఇలాంటివి జరగవని సిద్ధార్థ్ హామీ ఇవ్వడంతో పార్టీలోకి మళ్లీ అనుమతించామని అన్నారు. ఆ తరువాత పార్టీకి సంబంధించి పలు బాధ్యతలను అప్పగించామని చెప్పారు. కానీ కర్ణాటక, ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో బీఎస్పీ మార్గదర్శకాలను సిద్ధార్థ్ మళ్లీ ఉల్లంఘిచారని మాయావతి చెప్పారు. దీంతో, శనివారం ఆయనను పార్టీకి చెందిన అన్ని బాధ్యతల నుంచి తప్పించామని తెలిపారు.అయితే, సిద్ధార్థ్ మళ్లీ యూపీకి తిరిగొస్తున్నారన్న వార్తలు వ్యాపించాయని, పార్టీలో కార్యకలాపాలకు అడ్డంకులు సృష్టించేందుకు కుట్ర జరిగిందని ఆరోపించారు. కాబట్టి పార్టీ ప్రయోజనాల దృష్ట్యా తక్షణం ఆయనను పార్టీ నుంచి బహిష్కరించామని చెప్పారు. మమత మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌కు సిద్ధార్థ్ మామ అన్న విషయం తెలిసిందే.పార్టీ కోఆర్డినేటర్ బేనీవాల్‌కు కూడా క్రమశిక్షణ లేని కారణంగా పార్టీ నుంచి బహిష్కరించామని బీఎస్పీ చీఫ్ మాయావతి చెప్పారు. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్ బాధ్యతలను గతంలో ఆయనకు అప్పగించామని అన్నారు. కానీ ఆయన పార్టీ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తూ క్రమశిక్షణారాహిత్యం ప్రదర్శిస్తున్నట్టు తరచూ ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. కాబట్టి, పార్టీ ప్రయోజనాలను కాపాడుకునేందుకు బేనీవాల్‌ను కూడా బహిష్కరించామని తెలిపారు.

# భారత్ ఇక ప్రజాస్వామ్యం కాదు- ఇది రెండు గుర్రాల వ్యవస్థగా మారింది



**న్యూ ఢిల్లీ :** భారత ప్రజాస్వామ్య వ్యవస్థ, పార్ల మెంట్ పని తీరు, న్యాయవ్యవస్థలపై కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో స్పందించారు. భారత్ ఇక ఎంతమాత్రం ప్రజా స్వామ్య దేశం కాదని, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమై పోయాయని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం మన దేశం కేవలం రెండు గుర్రాల వ్యవస్థగా మారిపోయిందని ధ్వజమెత్తారు. ఈమేరకు ఎక్స్‌లో ట్వీట్ చేశారు."నేడు భారత్ ప్రజాస్వామ్ దేశంగా లేదు. ప్రజాభిప్రాయాన్ని సూచించే వ్యవస్థలన్నీ నిరుపయోగంగా మారాయి. దేశం ఇప్పుడు రెండు గుర్రాల వ్యవస్థగా తయారైంది. అందులో ఒకటి స్వేచ్ఛావిహారంతో వ్యవహరించే నిరంకుశ కార్యనిర్వాహక వర్గం కాగా, రెండోది మెమోరాండం ఆఫ్ ప్రొసీజర్‌తో సంబంధం లేకుండా తమ న్యాయమూర్తులను తామే నియమించుకునే న్యాయ వ్యవస్థ."- మనీశ్? తివారీ, కాంగ్రెస్ ఎంపీపాలక వర్గం స్వేచ్ఛాధికారాలతో ప్రజల హక్కులను నియంత్రిస్తుంటే, మరోవైపు న్యాయ వ్యవస్థ కార్యనిర్వాహక వర్గానికి అతీతంగా స్వతంత్ర నియమకాలతో తన స్వంత పరిధిని కాపాడుకునే ప్రయత్నం చేస్తోందని మనీశ్? తివారీ అన్నారు. పార్లమెంట్, ఇతర శాసన వ్యవస్థలు మాత్రం పూర్తిగా మూలనపడిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభలు తమ రాజ్యాంగబద్ధమైన బాధ్యతలైన ప్రజా సమస్యల చర్చ, చట్టాల సమగ్ర పరిశీలన వంటి విషయాలను పక్కనబెట్టాయన్నారు. కేవలం రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం రాజకీయ పార్టీలు కొట్లాడుకునే యుద్ధ ప్రాంగణాలుగా చట్టసభలు మారిపోయాయని తివారీ చెప్పుకొచ్చారు. 1990ల ప్రారంభం నుంచి దేశంలో రాజకీయ, రాజ్యాంగ నైతిక పతనం ప్రారంభమైందని, ఆ దిగజారుడు ప్రక్రియ ఇప్పటికీ ఆగకుండా మరింత దిగజారుతోందని విమర్శించారు.అలాగే, పార్లమెంట్ సమావేశాల పనిదినాలపై కూడా మనీశ్? తివారీ కీలక కామెంట్స్ చేశారు. స్వతంత్ర భారతంతో మొదటి లోక్‌సభ (1952-1957) ఏడాదికి సగటున 135 రోజులు సమావేశమై అనేక బిల్లులపై కూలంకషంగా చర్చించినట్లు పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన 17వ లోక్‌సభ కేవలం 55 రోజులు మాత్రమే సమావేశమైందన్నారు. అందులోనూ దాదాపు 30 నుంచి 35 రోజులు ఆందోళనలు, గందరగోళం, వాయిదాలకే సరిపోయాయినట్లు చెప్పారు. 13, 14, 15, 16వ లోక్‌సభల పనితీరు కూడా అంతకంటే మెరుగ్గా ఏమీ లేదని తీవారీ గుర్తుచేశారు. ప్రస్తుతం నడుస్తున్న 18వ లోక్‌సభ సభను స్తంభింపజేసే విషయంలో, చట్టసభల పనితీరు సమయం గత లోక్‌సభ రికార్డులను కూడా అధిగమించేలా కనిపిస్తోందని తివారీ వ్యాఖ్యానించారు. పునర్నిర్మాణం అవసరంభారత పార్లమెంట్, ఇతర శాసన వ్యవస్థలు తమ రాజ్యాంగ విధులని తిరిగి నిర్వర్తించాలంటే, మన ప్రజాస్వామ్య వ్యవస్థను సమూలంగా పునర్నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తివారీ పునరుద్ఘాటించారు. కేవలం పేరుకే ప్రజాస్వామ్యంగా ఉంటూ, అంతర్గతంగా ప్రతిష్టంభనలతో నడిచే వ్యవస్థ వల్ల ప్రజలకు ఎలాంటి మేలు జరగదని ఆయన స్పష్టం చేశారు."భారత పార్లమెంట్, ఇతర శాసన వ్యవస్థలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలంటే మన ప్రజాస్వామ్య వ్యవస్థను సమూలంగా పునర్నిర్మించాలి. పార్లమెంట్, శాసనసభలు తమ రాజ్యాంగ విధులు వదిలేసి, కేవలం అధికారాన్ని చేజిక్కించుకోవడానికి జరిగే యుద్ధ ప్రాంగణాలుగానే మారాయి. 1990ల ప్రారంభంలో మొదలైన ఈ పతనం ఇప్పటికీ ఆగంకుండా కొనసాగుతూనే ఉంది. మొదటి లోక్‌సభ ఏడాదికి 135 రోజులు సమావేశమైంది. 17వ లోక్‌సభ కేవలం 55 రోజులు మాత్రమే నడిచింది. ఇక ప్రస్తుతం ఉన్న 18వ లోక్‌సభ ఆందోళనలతో గత దిగువసభ రికార్డులను కూడా అధిగమించేలా కనిపిస్తోంది."- మనీశ్? తివారీ, కాంగ్రెస్ ఎంపీపార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నడుస్తున్న ప్రస్తుత తరుణంలో వివిధ ప్రజా సమస్యలపై ప్రతిపక్షాల ఆందోళనలు, సభ పదే పదే వాయిదా పడటం, బిల్లులపై సరైన చర్చ లేకుండానే ఆమోదం పొందడం వంటి పరిణామాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మనీశ్ తివారీ చేసిన చర్చనీయాంశంగా మారాయి.

# జెన్-జీ ఎప్పుడూ బీజేపీతోనే ఉన్నారు- సమాజంలోని ప్రతి వర్గం మోదీకి అండగా నిలుస్తుందనే నమ్మకం ఉంది



**న్యూ ఢిల్లీ :** జెన్ జీ ఎల్లప్పుడూ బీజేపీతోనే ఉన్నారని, సమా జంలోని ప్రతి వర్గం ప్రధాని మోదీకి అండగా నిలుస్తుందనే నమ్మకం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ ఆదివారం అన్నారు. మోదీ ప్రారంభించిన 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్? భారత్ సంకల్ప్? అభియాన్?'ను గోయెల్ ప్రశంసించారు. దేశ యువత ఉత్సాహం భారతదేశాన్ని మాదకద్రవ్య రహితంగా మారుస్తుందని ఆయన అన్నారు.

"జెన్ జీ ఎల్లప్పుడూ మాతోనే ఉన్నారు. జెన్? జీ మద్దతు, యువత శక్తి లేకుండా ప్రధాని మూడుసార్లు గెలిచి ఉండేవారు కాదు. సమాజంలోని ప్రతి వర్గం ప్రధాని మోదీతో నిలబడుతుందనే పూర్తి విశ్వాసంతో మేము ఉన్నాం. భారతదేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే మన యువత ఉత్సాహం వికసిత్ భారత్‌కు పునాది వేస్తుంది. ప్రధాని మోదీ దార్శనికతకు అనుగుణంగా యువతీ యువకులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సాగే ఈ సామూహిక పోరాటంలో చేరతారని నాకు పూర్తి నమ్మకం ఉంది" అని పీయూశ్ గోయెల్? అన్నారు.రాహుల్ గాంధీ భయపడుతున్నారు! మరోవైపు ప్రధాని మోదీకి యువతలో పెరుగుతున్న ఆదరణ చూసి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భయపడుతున్నారు అని గోయెల్ అన్నారు. రాహుల్ గాంధీ గతంలో తనకు తానే యువ నాయకుడిగా చెప్పుకుంటారు. కానీ ఇప్పుడు ఆ స్థాయి ఆదరణ ఆయనకు లేదు అని ఎద్దేవా చేశారు. యువ ఓటర్లు మద్దతు ఎప్పుడూ బీజేపీకే ఉంటుందని అన్నారు. భారత్?ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్న ప్రధాని మోదీ దార్శనికతకు వారు జై కొడుతున్నారని పేర్కొన్నారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం1997 నుంచి 2012 మధ్య జన్మించిన యువతను జెన్? జీ ఉంటారు. ప్రధాని మోదీ ఈ రోజు 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్? భారత్ సంకల్ప్? అభియాన్?' ప్రారంభించి, 28 వేలకుపైగా ప్రాంతాల్లోని కోటి మందికి పైగా యువతతో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా మాట్లాడారు. తాము ప్రారంభించిన ఈ కార్యక్రమం వ్యక్తిగత శ్రేయస్సుతో పాటు, కుటుంబాలు, సమాజం, యావత్ దేశ విస్తృత ప్రయోజనాలను అందిస్తుందని పేర్కొన్నారు. వికసిత్ భారత్? సంకల్ప్ అభియాన్ కోసం మాదకద్రవ్య రహిత సమాజం ఉండాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ముఖ్యంగా యువత శారీరకంగా ఆరోగ్యం గా, మానసికంగా దృఢంగా ఉండాలని, ఆత్మవిశ్వాసంతో ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల వంటి వినాశకరమైన అలవాట్లకు శాశ్వతంగా దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్‌లో భాగంగా చేపట్టిన మాదక ద్రవ్య రహిత యువత కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని డ్రగ్స్ రహిత సమాజం దేశాభివృద్ధికి ఎంత అవసరమో వివరించారు. గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఇప్పుడు 125 ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు కేంద్రప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని చెప్పారు. ఈ ఉద్యమం కేవలం ఓ వ్యక్తి కోసమో, ఓ కుటుంబం కోసమో కాదని వాటన్నింటికి మించి దేశం కోసమని ప్రధాని మోదీ తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే యువత శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో ఉండటమే కాకుండా డ్రగ్స్ లాంటి మహమ్మారులకు దూరంగా ఉండటం అత్యంత ఆవశ్యకమని ప్రధాని చెప్పారు. "ఓ యువకుడు డ్రగ్స్ మహవ్మారి బారినపడితే, అప్పుడు ఆ యువకుడే మాత్రమే కాదు ఓ కల కూడా ఓడిపోతుంది. ఓ కల అంతరించిపో తుంది. ఓ కుటుంబం ఓడిపోతుంది. కుటుంబ మంతా నాశనం అవుతుంది. సమాజం కూడా అసహ్యించుకుంటుంది. మత్తు కేవలం శరీరానికి మాత్రమే నష్టం చేయదు. మత్తు ఓ తల్లి నవ్వును కూడా లాగేసుకుంటుంది" అని మోదీ అన్నారు.

## ఇండోనేషియాలో ఘోర అగ్నిప్రమాదం.. ఐదుగురి మృతి, 41 మంది గల్లంతు..



**జకార్తా:** ఇండోనేషియాలోని మదురా ద్వీపం సమీపంలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. (ఆదివారం) సముద్రంలో ప్రయాణిస్తున్న ఓ ఫెర్రీలో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఐదుగురు మృతిచెందగా.. 41 మంది గల్లంతయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో ఫెర్రీలో మొత్తం 271 మంది ప్రయాణికులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతుండగా.. మరికొందరిని సురక్షితంగా కాపాడారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.ఇండోనేషియాలోని రెండో అతిపెద్ద నగరమైన తూర్పు జావాలోని సురబయ నుంచి దక్షిణ సులవేసిలోని మకాస్సర్‌కు వెళ్తుండగా ఈ అగ్నిప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన ఫెర్రీని ముతియారా సంతోసా-2గా అధికారులు గుర్తించారు. సహాయక చర్యల కోసం తొమ్మిది నౌకలను ఘటనాస్థలికి పంపించారు. నౌకకు నిప్పంటుకున్న వెంటనే భారీగా పొగలు వ్యాపించాయి. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు నిమిషాల వ్యవధిలోనే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మంటల నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు కొందరు ప్రయాణికులు ఫెర్రీ నుంచి సముద్రంలోకి దూకిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# సత్యనారాయణ వ్రతం- ఈ నియమాలు పాటిస్తే అష్టైశ్వర్యాలు ఖాయం!



సాధారణంగా కొత్తగా పెళ్లైన వధూవరులచేత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేయించడం సంప్రదాయం. అలాగే నూతన గృహప్రవేశం సమయంలో కూడా సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకోవడం ఆచారం. అలా కాకుండా ఒక నియమం ప్రకారం ప్రతి మాసంలో వచ్చే పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరిస్తే అనేక కష్టనష్టాల నుంచి ఉపశమనం లభిస్తుందని శాస్త్రవచనం. ఈ కథనంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత విశిష్టతను తెలుసుకుందాం.

**అన్ని సమస్యలకు ఒకటే పరిష్కారం**

జీవితంలో ఎంత ప్రయత్నించినా ఎదుగుదల లేకపోవడం, ఆర్థిక సమస్యలు, తలపెట్టిన పనుల్లో ఆటంకాలు, వివాహ ప్రయత్నాలు కలిసి రాకపోవడం, అనారోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు, ఆస్థి తగాదాలు, కోర్టు సమస్యలు ఇలా సమస్య ఏదైనా దానికి పరిష్కారం ఒక్కటే అని పురాణాలు చెబుతున్నాయి. అదే శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం. ప్రతి మాసంలో పౌర్ణమి తిథి వస్తుంది. 'శ్రీ సత్యనారాయణ స్వామి' వ్రతాన్ని పౌర్ణమి రోజున ఆచరించడం వల్ల విశేషమైన ఫలితాలు కలుగుతాయనేది మహర్షుల మాట. మరి ఈ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఎలా ఆచరించాలి? ఎన్ని మాసాలు ఆచరించాలి అనే విషయాలు ఇప్పుడు చూద్దాం.

**సత్యనారాయణ స్వామి వ్రతం ఎప్పుడు ప్రారంభించాలి?**

ప్రతి మాసంలో పౌర్ణమి తిథి వచ్చినప్పటికీ ఒక నియమానుసారం ఏడాది పాటు ప్రతి పౌర్ణమికి సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించాలనుకునే వారు వైశాఖ శుద్ధ పౌర్ణమి నుంచి ప్రారంభించడం మంచిది. మే 1, శుక్రవారం వైశాఖ శుద్ధ పౌర్ణమి కాబట్టి ఈ రోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించడం సకల శుభప్రదమని స్కంద పురాణంలో వివరించి ఉంది.

**సత్యనారాయణ స్వామి వ్రత విశిష్టత**

శ్రీ మహావిష్ణువును సత్య స్వరూపుడిగా ఆరాధించే అత్యంత పవిత్రమైన పూజ శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం. ఈ వ్రతం ఆచరించడం వల్ల కుటుంబంలో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆరోగ్య సిద్ధి కలుగుతాయని, సత్యం పలికే అలవాటు పెరుగుతుందని నమ్మకం. ముఖ్యంగా నూతన గృహప్రవేశం, వివాహం, ఇతర శుభకార్యాల సమయంలో ఈ వ్రతం చేయడం హిందూ సాంప్రదాయంలో చాలా విశిష్టమైనది. ముఖ్యంగా వైశాఖ పౌర్ణమి, కార్తీక పౌర్ణమి, మాఘ పౌర్ణమి రోజుల్లో సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరిస్తే ఇతర మాసాల్లో పున్నమి రోజుల్లో చేసిన దానికన్నా కోటిరెట్ల అధిక ఫలం లభిస్తుందని మహర్షులు చెబుతారు.

**సత్యమే దైవం**

సత్యనారాయణ స్వామి వ్రతం సత్యం, ధర్మంయొక్క ప్రాముఖ్యతను తెలుపుతుంది. "సత్యమేవ జయతే" అన్న వేద వాక్యానికి అనుగుణంగా, సత్యాన్ని ఆశ్రయించడం ద్వారా సకల శుభాలు కలుగుతాయనే సందేశాన్ని ఈ వ్రతం అందిస్తుంది.

**అష్టైశ్వర్య సిద్ధి**

ప్రతి పౌర్ణమికి ఇంట్లో సత్యనారాయణ వ్రతం చేసుకోవడం వల్ల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శ్రేయస్సు పొందుతారని పురాణాలు చెబుతున్నాయి.

**కష్టాలు తొలగిపోవడం**

సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఒక ఏడాది పాటు ప్రతి మాసంలో వచ్చే పున్నమి రోజు ఆచరించడం ద్వారా జీవితంలో ఎదురయ్యే అడ్డంకులు, కష్టాలు, దరిద్రం తొలగిపోతాయని, భగవంతుని అనుగ్రహం లభిస్తుందని విశ్వాసం.

***వ్రత విధానం***

సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించడానికి ముందుగా ఒక పీటపై బియ్యం పోసి దానిపై శ్రీ సత్యనారాయణ స్వామి చిత్రపటాన్ని ప్రతిష్టించుకోవాలి. ముందుగా దీపారాధన చేసి పసుపు గణపతిని పూజించాలి. అనంతరం అష్టోత్తర శతనామాలతో సత్యనారాయణుని పూజించాలి.

**కథా శ్రవణం**

సత్యనారాయణ స్వామి వ్రతంలో ముఖ్యమైన అంశం కథా శ్రవణం. ఈ వ్రతంలో మొత్తం 5 కథలు ఉంటాయి. ఈ కథలన్నీ సత్యాన్ని పాటించడం ఎంత గొప్పదో వివరిస్తాయి. భగవంతునికైనా సరే ఇచ్చిన మాట తప్పకూడదన్న సత్యాన్ని చెబుతూ, మాట తప్పితే ఎలాంటి పరిణామాలు ఉంటాయో వ్రతమాహాత్యం తెలుపుతుంది. వ్రతంలో భాగంగా భక్తిశ్రద్ధలతో ఈ 5 కథలు వినాలి. సత్యం, రుజువర్తనం ద్వారా సకల శుభాలు, ఐశ్వర్యాలు ఎలా పొందవచ్చో ఈ కథలు మనకు తెలుపుతాయి.

**ప్రసాద మహత్యం**

సత్యనారాయణ స్వామి వ్రతానికి ఎంత మహత్యం ఉందో, ఈ వ్రతంలో స్వామికి నివేదించే ప్రసాదానికి కూడా అంతే మహిమ ఉంది. అసలు సత్యనారాయణ స్వామి వ్రతం మొత్తం చేసుకుని ప్రసాదం స్వీకరించకపోవడం కానీ, ప్రసాదాన్ని చులకన చేయడం కానీ చేస్తే ఎలాంటి అనర్థాలు కలుగుతాయో వ్రత కథలో వివరించి ఉంటుంది. రవ్వ, పంచదారాలతో చేసే శ్రీ సత్యనారాయణ స్వామి ప్రసాదం రుచి శుచిలోనే కాదు మహిమలో కూడా ఉన్నతమైనది. అందుకే సత్యనారాయణ స్వామి ప్రసాదాన్ని అడిగి మరీ తీసుకోవాలి శాస్త్రం చెబుతోంది. సత్యనారాయణ స్వామి వ్రతం కేవలం ఒక పూజ మాత్రమే కాదు, సత్యాన్ని ఆచరిస్తూ, కష్టాలను తొలగించమని భగవంతుని శరణు వేడుకుంటూ, మానసిక ప్రశాంతతను పొందే అద్భుతమైన మార్గం. అందువలన పౌర్ణమి రోజున సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేసుకునే అవకాశాన్ని వదులుకోకూడదు. ఈ పౌర్ణమి రోజు మనం కూడా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరిద్దాం. సకల శుభాలు పొందుదాం. ఓం శ్రీ సత్యనారాయణ స్వామినే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# రోజ్‌మేరీ వల్ల ఉపయోగాలెన్నో - బొద్దింకలు పారిపోతాయట!



వంటలకు కమ్మని సువాసన, అమోఘమైన రుచిని అందించే ఆకుకూరలనగానే పుదీనా, కొత్తిమీర, మెంతి ఇవే గుర్తొస్తాయి. అయితే, రోజ్?మేరీలో కూడా ఈ గుణాలన్నీ ఉన్నాయంటున్నారు నిపుణులు. అందుకే, కొంతమంది ఈ మొక్క ఆకుల్ని కొత్తిమీరకు బదులుగా వాడుతుంటారని తెలియజేస్తున్నారు. అందుకే, ఇది కిచెన్ గార్డెన్?లోనూ ఓ భాగమైందట. అయితే, ఇలా వంటకాలకు రుచిని అందించడమే కాదు, దీనివల్ల ఇంట్లో, పెరట్లో బోలెడన్ని ఉపయోగాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!చీడపీడల నివారణ : బాల్కనీ, పెరట్లో పెంచే కాయగూర మొక్కలకు చీడపీడల బెడద ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే ఈ మొక్కలకు దగ్గర్లో రోజ్?మేరీ మొక్కని నాటాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఎందుకంటే, ఈ మొక్క వాసన మనకు పరిమళ భరితంగా అనిపిస్తుందట. కానీ, చీడపీడలకు కారణమయ్యే క్రిములు, పురుగులు ఈ వాసనను భరించలేవని అంటున్నారు. అందుకే, కాయగూరల మొక్కలకు దగ్గర్లో అక్కడక్కడా వీటిని నాటడం వల్ల మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు. వార్డ్?రోబ్ మూలల్లో : వార్డ్?రోబ్స్?లో చేరిన సిల్వర్ ఫిష్ వంటి చిన్నచిన్న పురుగులను తరిమికొట్టడంలోనూ రోజ్?మేరీ చక్కగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం ఎండిపోయిన రోజ్‌మేరీ ఆకుల్ని వార్డ్‌రోబ్ మూలల్లో ఉంచడం మేలని సూచిస్తున్నారు.తేనెతో నిగనిగలాడే చర్మం – తాజాదనంతో పాటు మొటిమలు, మచ్చలు మాయంక్రిమి సంహారిణిగా : రోజ్?మేరీలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు అధికంగా ఉంటాయి. కొద్దిగా వైట్ వినెగర్‌లో కొన్ని నిమ్మతొక్కలు, కొన్ని రోజ్‌మేరీ ఆకుల్ని వేసి కాసేపు మరిగించాలి. ఈ మిశ్రమాన్ని చల్లారాక స్ప్రే బాటిల్?లో పోసుకోవాలని చెబుతున్నారు. ఇది సహజసిద్ధమైన క్రిమి సంహారిణిగా పనిచేస్తుందని పేర్కొంటున్నారు. దీంతో ఆయా ఉపరితల ఏదైనా అత్యవసర నూనె కూడా కలుపుకోవచ్చని వివరిస్తున్నారు.బొద్దింకలు పారిపోతాయి : చాలామంది ల ఏదైనా అత్యవసర నూనె కూడా కలుపుకోవచ్చని వివరిస్తున్నారు.బొద్దింకలు పారిపోతాయి : చాలామంది ఇళ్లలో బొద్దింకల బెడద ఎక్కువగా ఉంటుంది. దీని నుంచి విముక్తి పొందాలంటే ఎండబెట్టిన రోజ్?మేరీ ఆకుల్ని ఇళ్లలో బొద్దింకల బెడద ఎక్కువగా ఉంటుంది. దీని నుంచి విముక్తి పొందాలంటే ఎండబెట్టిన రోజ్?మేరీ ఆకుల్ని ేస్తున్నారు. కావాలంటే సువాసన కోసం ఇందులో కొన్ని చుక్కల ఏదైనా అత్యవసర నూనె కూడా కలుపుకోవచ్చని వివరిస్తున్నారు.బొద్దింకలు పారిపోతాయి : చాలామంది ఇళ్లలో బొద్దింకల బెడద ఎక్కువగా ఉంటుంది. దీని నుంచి విముక్తి పొందాలంటే ఎండబెట్టిన రోజ్?మేరీ ఆకుల్ని ఇంట్లో అక్కడక్కడా ఉంచాలంటున్నారు. దీనివల్ల మంచి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు. అలంకరణ కోసం : పండగలు, ప్రత్యేక సందర్భాల్లో ఇంటి అలంకరణ కోసం కూడా రోజ్‌మేరీ ఆకుల్ని ఉపయోగించుకోవచ్చని నిపుణులు ఇంటి గుమ్మాలు, పూజా మండపాన్ని డెకరేట్ చేసుకోవచ్చని అంటున్నారు.ఇల్లంతా పరిమళ భరితంగా : నీళ్లు, నిమ్మరసం, రోజ్?మేరీ ఆకులు.. ఈ మూడింటినీ కొద్ది మోతాదుల్లో తీసుకొని నిపుణులు. ఈ క్రమంలో వెలువడే వాయువుల వల్ల ఇల్లంతా పరిమళ భరితంగా మారుతుందని చెబుతున్నారు. ఇలా ఇంటిని సువాసన భరితం చేయడంలోనూ రోజ్?మేరీ కీలక పాత్ర పోషిస్తుందని వివరిస్తున్నారు. పర్యావరణ హితంగా : రోజ్?మేరీ ఆకుల్ని ఎండబెట్టి పొడిచేసి రూపొందించే హెర్బల్ శాషేలు, ఎండిన ఆకులు నింపిన గాజు జార్స్ మొదలైన వాటిని బహుమతులుగా కూడా అందించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రయత్నం పర్యావరణ హితంగానూ ఉంటుందని అంటున్నారు.

# ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు- 'రంగం' విశేషాలు మీ కోసం!





తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద జాతర బోనాలు పండుగ. సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆషాఢ మాస బోనాల జాతర షెడ్యూల్ ఖరారైంది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాలు ఉత్సవం నేపథ్యంలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆగస్టు 2న ఉదయం 4 గంటలకు ప్రధాన బోనాల ఉత్సవం నిర్వహించనున్నారు. ఆగస్టు 3న ఉదయం ఎనిమిదిన్నరకు రంగం తర్వాత పదిన్నరకు అమ్మవారి గజవాహన ఊరేగింపు జరగనుంది. ఈ సందర్భంగా ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**ఆలయ విశేషాలు – స్థల పురాణం**

సికింద్రాబాద్లోని ఈ ఉజ్జయిని మహంకాళి ఆలయాన్ని 1815లో నిర్మించారు. సికింద్రాబాద్ పాత బోయిగూడ ప్రాంతానికి చెందిన సురటి అప్పయ్య బ్రిటిష్ ఆర్మీలో పనిచేసేవారు. ఆయన 1813 సంవత్సరంలో ఉద్యోగ రీత్యా మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి బదిలీ అయ్యారు. బదిలీ జరిగిన కొన్ని రోజుల్లోనే ఉజ్జయిని ప్రాంతంలో కలరా వ్యాధి వ్యాపించింది. దీంతో వేలాది మంది మరణించారు.

**అమ్మవారికి మొక్కుకున్న అప్పయ్య**

అదే సమయంలో సైనికుడిగా చేస్తున్న అప్పయ్య సహోద్యోగులతో కలిసి ఉజ్జయినిలోని మహంకాళి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ ప్రాంతంలో కలరా మహమ్మారి బారినుంచి ప్రజలను కాపాడి, పరిస్థితులు చక్కబడితే సికింద్రాబాద్లో లష్కర్లో ఆలయాన్ని నిర్మించి దానిలో అమ్మవారిని ప్రతిష్ఠిస్తానని మొక్కుకున్నారు.

**తగ్గుముఖం పట్టిన కలరా**

అమ్మవారి అనుగ్రహంతో కొన్ని రోజుల్లోనే కలరా వ్యాధి తగ్గుముఖం పట్టి ఆ ప్రాంతం సాధారణ స్థితికి చేరుకుంది. ఈ పరిస్థితులు కళ్లారా చూసిన అప్పయ్య అమ్మవారి దయవల్లే ఇదంతా జరిగిందని విశ్వసించారు. అప్పయ్య, అతడి మిత్రులు 1815లో అక్కడి నుంచి సికింద్రాబాద్కు వచ్చారు. తమ మొక్కుబడి గురించి కుటుంబ సభ్యులకు వివరించారు.

**మహంకాళికి తాత్కాలిక ఆలయం**

కుటుంబ సభ్యులు, ఇరుగు పొరుగు వారితో కలిసి పాత బోయిగూడ బస్తీకి దూరంగా ఉండే ఖాళీ ప్రదేశంలో ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రాంతంలో కట్టెలతో తయారు చేసిన మహంకాళి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఉజ్జయిని మహంకాళిగా నామకరణం చేసి పూజలు ప్రారంభించారు.

బావిలో లభించిన మాణిక్యాల అమ్మవారి విగ్రహంఆలయ నిర్మాణం జరుగుతున్న సందర్భంగా జాతరకు తరలివచ్చే భక్తుల కోసం నీటి సౌకర్యం కల్పించేందుకు పక్కనే పాడుబడి ఉన్న బావిని పునరుద్ధరించారు. ఈ సమయంలో వారికి మాణిక్యాల అమ్మవారి ప్రతిమ లభించింది. ఆ ప్రతిమను మహంకాళి అమ్మవారి విగ్రహం పక్కనే ప్రతిష్ఠించి మాణిక్యాల అమ్మవారిగా నామకరణం చేశారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఆలయం దినదిన ప్రవర్ధమానమవుతూ భాగ్యనగరానికి తలమానికంగా నిలిచింది. సంవత్సరం మొత్తం ఈ అమ్మవారి ఆలయం ఎప్పుడు భక్తులతో కళకళలాడుతూ ఉంటుంది.

**బోనాలు శోభ**

ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ఆగస్టు 2, ఆదివారం బోనాలు ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఉదయం 4 గంటలకు తొలి బోనం సమర్పణ జరుగుతుంది. ఇక రోజంతా నిరంతరం బోనాలు సమర్పిస్తూనే ఉంటారు.

**భవిష్యవాణి**

సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలలో అత్యంత ముఖ్యమైన ఘట్టం 'రంగం' పేరిట జరిగే భవిష్యవాణి. బోనాల జాతరలో భాగంగా రెండో రోజు సోమవారం ఉదయం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

**రంగం అంటే ఏమిటి?**

'రంగం' అంటే భవిష్యవాణి. రానున్న కాలంలో ప్రజలకు ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయి, వర్షాలు, పంటలు, ప్రకృతి సిద్ధమైన విషయాల గురించి అమ్మవారు జోగిని లేదా మాతంగి ద్వారా భవిష్యత్తును తెలియజేసే కార్యక్రమం.

**రంగం జరిగే విధానం**

రంగం సందర్భంగా ప్రధాన ఆలయం ముందు మాతంగి ఒక పచ్చి కుండపై నిలబడి, కళ్లు మూసుకుని అమ్మవారి అనుగ్రహంతో భవిష్యత్తును చెబుతారు. ఈ సమయంలో ఆమె చెప్పే విషయాలను భక్తులు దైవవాణిగా భావిస్తారు.


**భవిష్యవాణి సారాంశం**

రంగం కార్యక్రమంలో వినిపించే భవిష్యవాణిలో అమ్మవారు ప్రజల పూజలతో సంతృప్తి చెందారా లేదా, ఏమైనా ఆగ్రహంగా ఉన్నారా, అమ్మవారిని సంతోషపెట్టే విధంగా పూజలు ఎలా చేయాలి, వర్షాలు సమృద్ధిగా పడతాయా లేదా అనే విషయాలను మాతంగి వెల్లడిస్తారు. సుమారు 200 ఏళ్ల చరిత్ర కలిగిన సికింద్రాబాద్‌లో ఆషాఢ మాసంలో జరిగే ఈ బోనాల జాతర, రంగం కార్యక్రమాన్ని మనం కూడా వీక్షించి అమ్మవారి అనుగ్రహాన్ని పొందుదాం.

**ఓం శ్రీ మాత్రే నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది గా మీ వ్యక్తిగత విషయం.

# ప్రెగ్నెన్సీలో స్వీట్స్ తినొచ్చా? - నిపుణుల సమాధానం ఇదే!



ప్రెగ్నెన్సీ టైంలో హార్మోన్లలో ఎన్నో రకాల మార్పులు వస్తుంటాయి. ఇవి శారీరకంగా, మానసికంగా పలు రకాల ప్రభావాలను చూపుతుంటాయి. అందుకే, కొన్ని ప్రత్యేకమైన ఆహార పదార్థాలను తినాలనే కోరిక విపరీతంగా పెరుగుతుంది. దీనినే సాధారణంగా "ప్రెగ్నెన్సీ క్రేవింగ్స్" అని పిలుస్తారు. ఈ క్రేవింగ్స్‌లో అన్నిటికంటే ముఖ్యంగా స్వీట్స్, ఐస్‌క్రీమ్‌లు, చాక్లెట్లు తినాలనే కోరిక ఎక్కువగా అనిపిస్తుందట. అయితే, కొందరు మహిళలకు గర్భధారణ మధుమేహం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందట. అది పుట్టబోయే బిడ్డకూ సంక్రమించే ప్రమాదం కూడా ఉండొచ్చట. మరి, ఇలాంటి పరిస్థితుల్లో ప్రెగ్నెన్సీ టైంలో స్వీట్స్ తినొచ్చా? లేదా? అనేది ఇప్పుడు తెలుసుకుందాం!చాలా మంది గర్భిణులలో చక్కెర స్థాయిలు ఐదో నెల నుంచి పెరుగుతాయట. కొంతమందికి మొదటి నెల నుంచే మొదలైతే.. ఇంకొందరికి ఏడు, ఎనిమిది నెలల్లో పెరుగుతాయంటున్నారు ప్రముఖ పోషకాహార నిపుణురాలు డాక్టర్ జానకీ శ్రీనాథ్. ఈ చక్కెర స్థాయిలు నిలకడగా ఉన్నప్పుడు గర్భస్థ శిశువు ఆరోగ్యంగా పెరుగుతుందని పలు అధ్యస్వీట్స్ ప్రమాదకరమా? : మనకు రోజుకి 20 గ్రా. చక్కెర అవసరమంటున్నారు డాక్టర్ జానకీ శ్రీనాథ్. అది కూడా చక్కెర స్థాయిలు నిలకడగా ఉన్నప్పుడు మాత్రమే తీసుకోవాలని చెబుతున్నారు. అయితే, కొంతమంది గర్భిణులు మాత్రం రోజూ స్వీట్స్ ఎక్కువగా తింటూ ఉంటారట. చాలా స్వీట్స్ తయారీలో పాలు, పంచదార, నెయ్యి, నూనెలు, పిండి పదార్థాలు లాంటి వాడుతుంటారని వివరిస్తున్నారు. కొన్ని రకాల స్వీట్స్?ను పాకం పడతారు. వీటివల్ల శరీరంలో కేలరీలు పెరుగుతాయంటున్నారు. దీంతో బరువు పెరిగి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఒక్కసారిగా అధికమవుతాయని చెబుతున్నారు. దీని ప్రభావం శిశువు ఎదుగుదలపైనా పడుతుందట. కాబట్టి, ఇప్పుడు ఏం తినాలి, ఎంత తినాలి అనేది వారి ఎత్తు, బరువులపై ఆధారపడి ఉంటుందని పేర్కొంటున్నారు.మోకాలి నొప్పులా? – ఈ జాగ్రత్తలు తీసుకోవాలంటున్న నిపుణులు!

దయాబెటిస్ వచ్చే అవకాశం ఉందా? : గర్భధారణ సమయంలో ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు వంటి పోషకాహారం తీసుకోవాలని డాక్టర్ జానకీ శ్రీనాథ్ సూచిస్తున్నారు. తీపి తక్కువ ఉండే స్వీట్స్ అప్పుడప్పుడు తింటే పర్వాలేదని చెబుతున్నారు. కానీ, ఒకేసారి ఎక్కువ మొత్తంగా తినొద్దని సలహా ఇస్తున్నారు. అలాగే, కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా దయాబెటిస్ ఉంటే కాస్త జాగ్రత్తగా ఉండాలని పేర్కొంటున్నారు. ఎందుకంటే, ఒక్కోసారి తల్లి రక్తంలోని గ్లూకోజ్ స్థాయిల్లోని హెచ్చుతగ్గుల వల్ల ఉమ్మనీరు ఎక్కువై నెలలు నిండకుండానే డెలివరీ అయ్యే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు.

అంతేకాదు, ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉందట. భవిష్యత్తులో తల్లీబిడ్డలకు మధుమేహం వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో నెలల నిండే కొద్ది తీపి పదార్థాలు తగ్గించి పోషకాహారం తీసుకోవాలని తెలియజేస్తున్నారు. అలాగే, బ్రౌన్ షుగర్, రెడీ టూ యూజ్ షుగర్ సిరప్, బెల్లం వంటివి కూడా ఈ సమయంలో తీసుకోకపోవడమే మంచిదని చెబుతున్నారు. అప్పుడే బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందని వివరిస్తున్నారు.

చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# భారతదేశ ఔనత్యాన్ని చాటి చెప్పే త్రివర్ణ పతాకం

**- రూపకర్త పింగళి వెంకయ్య గారి జయంతి నిర్వహించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు**





**విజయనగరం, ఆగస్టు 2,**

భారతదేశ ఔనత్యాన్ని త్రివర్ణ పతాకం చాటి చెప్తుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు పేర్కొన్నారు. విజయనగరంలోని మంత్రి గారి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్య గారి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ముచ్చట కొలిపే మూడు రంగులతో భారతదేశ ప్రజలు గర్వించే విధంగా జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య గారు మన తెలుగు వాడు కావడం గర్వించదగిన విషయమని తెలిపారు. మన జాతీయ జెండా కేవలం జండా కాదని, అది భారతీయ ఆత్మగౌరవానికి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో కోట్లాది మందిని ఏకతాటిపైకి తెచ్చిన ఘనత మువ్వన్నెల జెండాకి దక్కుతుందన్నారు. నేడు పింగళి వెంకయ్య గారి జయంతి సందర్భంగా మహనీయుడి త్యాగాన్ని, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకోవాలని, నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. జాతిపిత గాంధీజీ గారి పిలుపుతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఆయన, మన దేశానికి ఒక ప్రత్యేక జెండా ఉండాలని సూచించగా, అప్పట్లోనే దాదాపు 30 దేశాల జెండాలను పరిశోధించి, భారత సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా త్రివర్ణ పతాకాన్ని రూపొందించారన్నారు. భారత జాతీయ పతాకంలోని ప్రతి రంగుకు ఒక ప్రత్యేకమైన, విశిష్టమైన అర్థం ఉంటుందన్నారు. కాషాయ రంగు దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీరుల శౌర్యానికి, త్యాగానికి ప్రతీక కాగా, తెలుపు రంగు దేశంలో విలసిల్లాల్సిన శాంతి, సత్యం, పవిత్రతలను సూచిస్తుందనీ, ఆకుపచ్చ రంగు దేశ సుభిక్షానికి, నమ్మకానికి, పచ్చని పంటలతో విలసిల్లే సమృద్ధికి నిదర్శనంగా గుర్తించే విధంగా, మధ్యలో ఉండే 24 ఆకుల అశోక చక్రం నిరంతర ప్రగతికి, ధర్మానికి చిహ్నంగా ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి కొండపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కళా వైభవానికి ప్రతీక బళ్లారి రాఘవ.

**- తెలుగు నాటక రంగంలో ఆయన సేవలు చిరస్మరణీయం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**ఎన్టీఆర్ జిల్లా--విజయవాడ తేదీ: ఆగస్టు 02, 2026**

తెలుగు నాటక రంగానికి విశిష్ట సేవలందించిన మహానటుడు బళ్లారి రాఘవ కళా వైభవానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు.బళ్లారి రాఘవ జయంతి సందర్భంగా ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు నాటక రంగ అభివృద్ధికి బళ్లారి రాఘవ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నటనకు నూతన ఒరవడిని తీసుకువచ్చిన మహానటుడిగా, కళను సామాజిక చైతన్యానికి సాధనంగా మలిచిన మహోన్నత వ్యక్తిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన నటించిన అనేక నాటకాలు ప్రేక్షకులను ఆలోచింపజేసే విధంగా ఉండేవని.. వినోదంతో పాటు సమాజానికి మంచి సందేశాలను అందించడంలో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు.కళను సమాజ మార్పునకు ఒక శక్తివంతమైన సాధనంగా భావించిన బళ్లారి రాఘవ.. తన జీవితాంతం నాటక కళాభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేశారన్నారు. బళ్లారి రాఘవ ఆశయాలు, కళా వారసత్వం నేటి కళాకారులకు, భావి తరాలకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# తెలుగు వారి సత్తా చాటిన నాయకుడు ఎన్టీఆర్

**- పారసాం గ్రామంలో ఎన్టీఆర్, గౌతమ బుద్ధుని విగ్రహాలు ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోజ్ బంగార్రాజు, పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి గార్లు**



**నెల్లిమర్ల, ఆగస్టు 2**

తెలుగువారి సత్తా దశ దిశలా చాటి చెప్పిన మహానాయకుడు ఎన్టీఆర్ అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నెల్లిమర్ల నియోజకవర్గం పారసాం గ్రామంలో ఎన్టీఆర్, గౌతమ బుద్ధుని విగ్రహాలను ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు, పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవితో కలిసి ప్రారంభించారు. ఒక చిన్న గ్రామంలో ఎన్టీఆర్, గౌతమ బుద్ధుని విగ్రహాలు పెట్టుకోవడం చాలా ఆదర్శనీయమన్నారు. మహనీయుల విగ్రహాలు గ్రామాలలో ఉన్నప్పుడు, ఆ విగ్రహాలను చూసినప్పుడు మనిషిలో చైతన్యంతో పాటు ఆశయ సాధన గుర్తుకు వస్తుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారం చేపట్టి, ఢిల్లీ పెద్దలకు తెలుగువారి సత్తా చాటిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ప్రతి పేదవాడు రెండు పూటలా కడుపు నింపుకోవాలనే ఆశయంతో కిలో రెండు రూపాయలకే బియ్యం అందజేసిన ఘనత ఎన్టీఆర్ కి మాత్రమే దక్కుతుందన్నారు. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సారథ్యంలో శ్రీకాకుళం నుంచి కళా వెంకట్రావు, విజయనగరం నుంచి అశోక్ గజపతి రాజు, విశాఖ నుంచి అయ్యన్నపాత్రుడు గార్లను మంత్రిగా చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. కొండపల్లి పైడితల్లి నాయుడు మనవడుగా రైతు బిడ్డగా మీ అందరికీ సేవ చేసే అదృష్టాన్ని తెలుగుదేశం పార్టీ అందించిందన్నారు. అనునిత్యం ప్రజల కోసం తపిస్తుందని, అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తుందని, అన్ని వర్గాల వారికి మంచి చేయటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఎన్నికల్లో చూపించిన అభిమానంతోనే తాను భారీ మెజార్టీతో ఎమ్మెల్యే అయ్యానని.. ఇప్పుడు కూడా తనపై అదే అభిమానం చూపిస్తున్నందుకు ధన్యవాదాలు చెపుతున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో ఏపీలో కూటమి ప్రభుత్వ పాలనలో అవినీతి రహిత పాలనతో పాటు తిరుగులేని అభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు రు. 20 లక్షలతో రెండు రహదారుల నిర్మాణంతో పాటు శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయ అభివృద్ధి కోసం రు. 40 లక్షలు మంజూరైనట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ పేదోడు ఈ రోజు పట్టెడన్నం తింటున్నాడంటే మహనీయుడు ఎన్టీఆర్ పుణ్యమే అని.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు అందరూ ఎప్పుడు మనస్సుల్లోనే కొలుచుకునే శ్రీరాముడు, శివుడు, మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. తెలుగుజాతి ఖ్యాతిని దశదిశలా చాటిచెప్పిన మహనీయుడి విగ్రహాన్ని మారుమూల గ్రామంలో నారయణరావు గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. సొంత లాభం కొంత మానుకుని పొరుగు వారికి తోడుపడవోయ్ అన్న గురజాడ మాటే ఆదర్శంగా ఎన్టీఆర్ సినిమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చి కోట్లాది మంది తెలుగు ప్రజల ఉన్నతికి పాటుపడ్డారని బంగార్రాజు కొనియాడారు. తెలుగుదేశం పోలిట్‌బ్యూరో సభ్యురాలు గంట్యేడ శ్రీదేవి మాట్లాడుతూ కూడు, గుడ్డ, గూడు నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగుజాతి, తెలుగువాడి గొప్పతనం ప్రపంచ నలుమూలలా తెలియజేసిన మహా వ్యక్తి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఈ రోజు ఈ గ్రామంలో ఆవిష్కరింపజేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎన్టీఆర్ బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూడా పేదలు, మహిళలకు అండగా ఉండేందుకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు కూడా అమలు చేస్తున్నారని ప్రశంసించారు.

# పీజీఆర్ఎస్‌పై స్పందనకు ప్రత్యేక క్యూఆర్ కోడ్

**- ఈ నెల 3న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ..**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**






**ఎన్‌టీఆర్ జిల్లా/విజయవాడతేదీ: ఆగస్టు 02, 2026**

ఈ నెల 3వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం ... పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని.. అదే విధంగా అర్జీదారులు తమ స్పందన తెలియజేసేందుకు ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు పీజీఆర్ఎస్ సేవలు పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అ భిప్రాయాలు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. ప్రజా స్నేహపూర్వక పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంతో పాటు డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ సూచించారు.

# మిద్దె తోటలతో ఆరోగ్య మహాభాగ్యం..

**- మిద్దె తోటలతో పచ్చని ప్రగతి.. ఆరోగ్యకర భవిష్యత్**

**- హరిత సమాజ నిర్మాణానికి సీటీజీ కృషి భేష్**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**పత్రికా ప్రకటనఎన్టీఆర్ జిల్లా/విజయవాడ**

మిద్దె తోటలతో ఆరోగ్యకర హరిత సమాజ నిర్మాణం సాధ్య పడుతుందని.. ప్రతి కుటుంబం తమ ఇంటి మిద్దెపై కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలను పెంచే అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. మిద్దె తోటలు కుటుంబానికి తాజా, సురక్షితమైన పోషకాహారం అందించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ (సీటీజీ)– విజయవాడ ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం




విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి 450 మందికి పైగా సభ్యులు, గార్డెనింగ్ ఔత్సాహికులు, పర్యావరణ ప్రేమికులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ చేపడుతున్న హరిత కార్యక్రమాలను అభినందించారు. ప్రతి ఇంట్లో మిద్దె తోటలు ఏర్పాటు చేసుకుని సేంద్రీయ కూరగాయలను పండించడం ద్వారా కుటుంబాలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని, పిల్లల్లో చిన్నప్పటి నుంచే మొక్కల పెంపకంపై ఆసక్తి పెంపొందించడం ద్వారా ప్రకృతి పట్ల బాధ్యతతో కూడిన భావనతో పాటు ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని పేర్కొన్నారు. హరిత సమాజ నిర్మాణానికి సీటీజీ చేస్తున్న కృషి ప్రశంసనీయమైనదని పేర్కొన్నారు.వేదికపై వ్యర్థ వస్తువులతో రూపొందించిన ఆకర్షణీయమైన కళాకృతులను పరిశీలించిన కలెక్టర్ వాటిని రూపొందించిన హసీనాను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఇటువంటి రీసైక్లింగ్ ఆధారిత సృజనాత్మక పోటీలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, పర్యావరణ స్పృహ, కళాత్మక నైపుణ్యాలను ప్రోత్సహించాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా వయోవృద్ధ గార్డెనర్లు, సీటీజీ సభ్యులు బలిజేపల్లి వేణుగోపాలరావు, వరలక్ష్మి దంపతులు, పగడాల సుభాష్ బాబు, ముత్యాల ఈశ్వరి దంపతులు, అబ్బూరి వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి దంపతులు, యువ గార్డెనర్ కె. శ్రీనివాస్ తదితరులను సత్కరించారు.కార్యక్రమంలో సీటీజీ అడ్మిన్లు పీవీడీ నాగేశ్వరరావు, షేక్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



# కోనేరు కుటుంబం విలువలకు హుందాతనానికి నిలువెత్తు నిదర్శనం

- అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్
- ఘనంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ జన్మదిన వేడుకలు





**భద్రాద్రి కొత్తగూడెం**
కోనేరు కుటుంబం విలువలకు హుందాతనానికి సేవా తత్పరతకు నిలువెత్తు నిదర్శనమని అభ్యుదయ కళాసేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ చిన్ని జన్మదినం సందర్భంగా ఆదివారం శ్రీనగర్ కాలనీలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో ఆచార్య డాక్టర్ మద్దెల తన బృందంతో పాల్గొని గజమాలలతోనూ శాలువాలతోనూ కోనేరు చిన్నిని ఘనంగా సత్కరించి అభినందించి పుష్పాభిషేకాన్ని జరిపించారు. ముందుగా కేక్ కట్ చేసి కోనేరు చిన్నికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ రాజకీయాలలో నేడు విలువలు మృగ్యమై నిస్వార్థ సేవలు త్యాగాలు కానరాక అంతరించిపోతున్న తరుణంలో రాజకీయాల్లో విలువలను హుందాతనాన్ని నికార్సైన నిబద్ధతను ఆచరించి చూపించి విలువలను కాపాడి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి మంత్రిగా కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లి తనదంటూ ప్రత్యేకముద్రవేసిన దివంగత కోనేరు నాగేశ్వరరావు తనయుడుగా కోనేరు సత్యనారాయణ చిన్ని వారి రాజకీయ ఆశయాలకు వారసుడిగా నిలిచి నిస్వార్థ సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. కార్యకర్తలకు ప్రజలకు అండగా ఉంటూ ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తున్నారని భవిష్యత్తులో చిన్ని ఇంకా ఉన్నత స్థానాలను అధిరోహించి ప్రజలకు ఆశాజ్యోతిగా నిలవాలని దీవించారు. అదేవిధంగా పెద్ద కుమారుడు కోనేరు పూర్ణచంద్రరావు లయన్స్ క్లబ్ నాయకుడిగా కొత్తగూడెం క్లబ్ సెక్రటరీగా కోనేరు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేతగా సమాజానికి ఎన్నో రకాల సేవలు అందిస్తున్నారని ఈ విధంగా కోనేరు కుటుంబమంతా విలువలకు హుందాతనానికి యదార్థతకు సేవా తత్పరతకు నిలువెత్తు నిదర్శనమని అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవి సినీ గీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. అనంతరం కోనేరు సత్యనారాయణ చిన్ని మాట్లాడుతూ కొత్తగూడెం ప్రజలకు అన్నివేళలా అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా ప్రజలందరూ తమకు కోనేరు కుటుంబం అండగా ఉంటుందని భావించాలని కోనేరు ఆశయాల సాధన లక్ష్యమని హర్షద్వానాల మధ్య ప్రకటించారు. ఆత్మీయ పండుగగా జరిగిన ఈ జన్మదిన వేడుకల సంబరంలో కోనేరు సత్యనారాయణ చిన్ని, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతోపాటు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జేవీఎస్ చౌదరి, అభ్యుదయ కళాసేవ సమితి సంఘ నాయకులు అపంబాలు అల్లి శంకర్, సినీ నటులు చిత్రపురి సొసైటీ వెల్ఫేర్ కార్యదర్శి తాండూర్ ధనరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్, రాష్ట్ర బీసీ నాయకులు సురేందర్, ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు కామ్రేడ్ దస్తగిరి డి.సుధాకర్, రాష్ట్ర మైనార్టీ నాయకులు సల్మాన్ ఖాన్ తోత, రాజేశ్వరరావు, సాయి కుమార్, అంబేద్కర్ సంఘం మహిళా నాయకురాళ్ళు బడికల పుష్పలత, జోగు రమాదేవి, కుంచె లావణ్య, రుద్రంపూర్ సర్పంచ్ రుక్మిణి, స్వర్ణలత ఆకుల పద్మ తదితరులతోపాటు కోనేరు కుటుంబానికి అత్యంత సన్నిహితులు, కార్పొరేటర్ రావి రాంబాబు, కార్పొరేటర్ హరిహరన్, కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతోటి పాల్, ఐఎన్టీయూసీ నాయకులు సబ్బారపు మధుసూదన్ చిన్ని, కొత్తగూడెం పాల్వంచ కార్పొరేట్ వైస్ చైర్మన్ లలిత కుమారి, జేపీ కుమార్, జెపి సైమన్, పొన్నె కంటి సంజీవ రాజు, బుగుల రవి కుమార్ గౌడ్, సురేష్ గౌడ్, పాల్వంచ నుండి ఆకెళ్ళ రాఘవ అహ్మద్, వడ్లమూడి పూర్ణచంద్రరావు, ఇంకా వివిధ సంఘాల నుండి నాయకులు అభిమానులు శ్రేయో భిలాషులు పెద్ద ఎత్తున తరలివచ్చి కోనేరు సత్యనారాయణ చిన్నిని సత్కరించి అభినందించారు.

# సింగరేణిలో ఖాళీ పోస్టుల భర్తీకి వ్రాత పరీక్ష



**భద్రాద్రి కొత్తగూడెం**
సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఫార్మసిస్ట్ టి అండ్ఎస్ గ్రేడ్-డి పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసే దానిలో భాగంగా ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ అండ్ పిజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. 19 పోస్టుల ఖాళీలకుగాను అర్హులైన 203 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా 196 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ అండ్ పిజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం (పర్సనల్) ఈఈ అండ్ ఆర్సి ఏ.జే.ఎం మురళీధరరావు, ఏజీ ఎం(విజిలెన్స్) ఎస్.వి.మురళీధర రాజు పర్యవేక్షించి పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు సింగరేణి వెబ్ సైట్ సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖ ద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియ జేయటం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో ఏజి ఎం(పర్సనల్) పి.వేణుగోపాలరావు, పర్సనల్ మేనేజర్ బి.సమ్మయ్య డివైపిఎం డి.నాగేశ్వర రావు, విజిలెన్స్ఆఫీసర్స్ కే.రామకృష్ణ, ఎం డి.హషిం పాషా, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది రిక్రూట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేద రెడ్డి విద్యార్థులకు ఉచిత పోలీస్ కోచింగ్

- హైదరాబాద్‌లో ఉచిత శిక్షణ, హాస్టల్ సదుపాయం
- బుట్టెంగారి మాధవరెడ్డి
- రెడ్డి జాగృతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**భద్రాద్రి కొత్తగూడెం**
ఆర్థికంగా వెనుకబడిన పేద రెడ్డి విద్యార్థులకు అండగా నిలిచేందుకు రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఉచితంగా పోలీస్ కోచింగ్ నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రెడ్డి జాగృతి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అర్హులైన రెడ్డి అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు ఉచిత హాస్టల్, భోజన సదుపాయాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క ప్రతిభావంతుడైన విద్యార్థీ పోటీ పరీక్షల శిక్షణకు దూరం కాకూడదనే కల్పంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. పోటీ పరీక్షలలో ఉద్యోగాల సాధనే లక్ష్యంగా ఉన్న పేద రెడ్డి విద్యార్థులు రెడ్డి జాగృతి ప్రతినిధులను సంప్రదించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం రెడ్డి జాగృతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా ముప్పని సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొండా రెడ్డి, కోశాధికారిగా దుగ్గెంపూడి భాస్కర్‌రెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి వ్యవస్థాపక సభ్యుడు నిరుడు దయాకర్‌రెడ్డి నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందించారు. రెడ్డి జాగృతి సంస్థను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఈ సందర్భంగా నూతన కమిటీకి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి బాలిరెడ్డి, శ్రీనివాస రెడ్డి, రమణా రెడ్డి, సుబ్బారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, గుర వారెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలతో చెలగాటమాడితే సహించం






- శ్రమకు తగ్గ వేతనం చెల్లించాలి
- కనీస వేతనం 26,000 ఇవ్వాలి
- కార్మికులకు నష్ట దాయకంగా ఉన్న కొత్త కొత్త జీవోలను రద్దు చేయాలి
- 10న జైల్ భరోను జయప్రదం చేయాలి

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మధు

**భద్రాద్రి కొత్తగూడెం**
ప్రభుత్వ ప్రైవేట్ రంగ పరిశ్రమలలో పనిచేస్తున్న ఫిక్స్ టర్మ్ నాన్ రెగ్యులర్, కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోమని పోరాటాన్ని ఉధృతం చేస్తామని అందరికీ కనీస వేతనం 26,000 చెల్లించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు కార్యాలయంలో ఆదివారం జరిగిన ఫిక్స్ టర్మ్ నాన్ రెగ్యులర్ కాంట్రాక్టు కార్మికుల ప్రథమ మహాసభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు మాట్లాడుతూ శ్రమదోపిడి చేస్తున్న ప్రభుత్వ ప్రైవేటు రంగాల యజమానులకు అనుకూలంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు. కార్మికుల శ్రమను దోచుకొని కనీస వేతనం చెల్లించకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఎన్ఎండిసి, హెవీ వాటర్ ప్లాంట్, సింగరేణి, కేటీపీఎస్, ఐటీసీ తదితర పరిశ్రమలు పనిచేస్తున్న కార్మికుల శ్రమను గౌరవించి వారందరికీ కనీస వేతనం 26000 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పని గంటలు పెంచి శ్రమ దోపిడీ చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ప్రతి కార్మికుడు ప్రశ్నించాలన్నారు. కార్పొరేట్ కంపెనీలకు దాసోహం చేస్తున్న పాలకవర్గ విధానాలపై ప్రతి కార్మికుడు ముక్తకంఠంతో ఎదిరించాలని ఆయన అన్నారు. కార్పోరేట్ సంస్థలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న క్విట్ కార్పోరేట్- క్విట్ మోడీ నినాదంతో జైల్ భరో కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు ఔట్సోర్సింగ్ కార్మికులు ఫిక్స్ టర్మ్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికులకు వ్యతిరేకంగా వారి పని గంటలు పెంచుతూ జీతాలను తగ్గిస్తూ కొత్త కొత్త ప్రభుత్వ ఉత్తర్వులను ప్రవేశపెట్టి వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న పాలకులపై కన్నెర్ర జేయాలని అన్నారు. కార్మిక సంఘాలతో చర్చించకుండా వారి శ్రమను గుర్తించకుండా వేతనాలు తగ్గిస్తూ విడుదల చేస్తున్న జీవోలను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా రవి, సహాయ కార్యదర్శి కే.సత్య, భూక్య రమేష్, మాతంగి రాజేష్, నాయకులు పాషా, అల్లి నాగయ్య, శివ, గోపాల్, నాగేశ్వరరావు, సతీష్, బత్తుల గోపాలరావు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల ఒకటవ తేదీనే వేతనాలు చెల్లించాలి

- ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్



**హైదరాబాద్ జిల్లా,**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీన నే వేతనాలు చెల్లిస్తామని పలు ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయడంతో పాటు అనేక సమావేశాల్లో హామీ ఇచ్చింది. అయితే, ఆ హామీలు ఇప్పటికీ పూర్తి స్థాయిలో అమలు కాకపోవడంతో ఉద్యోగుల ఆశలు ప్రతిసారి నిరాశగా మిగిలిపోతున్నాయి. నెల మొదటి తేదీన వేతనాలు అందకపోవడం వల్ల జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి కిరాయి, కరెంట్ బిల్లు,ఈఎంఐలు, పిల్లల చదువులు, నిత్యవసర వస్తువులు, కుటుంబ పోషణ కష్టంగా మారిందని తెలియజేశారు. రెండవ పీ.ఆర్.సీ సంవత్సరం దాటిన ఇంతవరకు అమలు చేయలేదు పి ఆర్ సి ఎప్పుడు ఇస్తారో కూడా క్లారిటీ లేదు కావున న్యాయమైన హక్కులు కూడా అందక ఎన్హెచ్ఎం ఉద్యోగులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్య మరియు వైద్యం ప్రక్షాళన చేయాలని ఉద్యోగుల పక్షాన కోరుతున్నాం. తెలంగాణ ప్రజలకు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు బడుగు, పేద ప్రజలకు సేవల చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నది ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు. ప్రజారోగ్యాన్ని, ప్రజలను కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీననే వేతనాలు చెల్లించేవిధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, పెండింగ్లో ఉన్న పెరిగిన వేతనాలు మరియు ఉద్యోగులకు రావాల్సిన గత ప్రభుత్వం విడుదల చేసింది ఏడు నెలల పిఆర్ సి బకాయిలు తక్షణమే చెల్లించాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐట ియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్హెచ్ఎం ఉద్యోగుల అందరం కలిసి ఉద్యమ కార్యాచరణ చేపట్టి, అవసరమైతే నిరవధిక సమ్మెకు కూడా వెనుకాడబోమని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగులందరి పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

# ఘనంగా ఇండియన్ ఫాదర్ ఆఫ్ కెమిస్ట్రీ జన్మదిన వేడుకలు

- మర్కల్ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహణ



**కామారెడ్డి జిల్లా,**
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఇండియన్ ఫాదర్ ఆఫ్ కెమిస్ట్రీ అయిన ఆచార్య ప్రఫుల్ల చంద్ర రాయ్ జన్మదినోత్సవం పురస్కరించుకొని జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవాన్ని చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, ఆచార్య ప్రఫుల్ల చంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి సత్కరించారు. మరియు రసాయన శాస్త్ర విభాగాధిపతి మీనా, ప్రఫుల్ల చంద్ర రసాయన శాస్త్రానికి అందించిన సేవలను గురించి విద్యార్థులకు వివరించారు. మరియు విద్యార్థులు కూడా రసాయన శాస్త్ర గొప్పదనం గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. కెమిస్ట్రీ పరీక్షలో ఉన్నత ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి, రసాయన శాస్త్ర అధ్యాపకురాలు ఝాన్సీ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాకాంబరి దేవిగా భక్తులకు మైసమ్మ తల్లి దర్శనం.. వచ్చే వారం బోనాల పండుగ వైభవం!

**శేరి లింగంపల్లి, ఆగస్టు 02:** శేరి లింగంపల్లి సర్కిల్ పరిధిలోని చందానగర్ డివిజన్, లింగంపల్లి నుండి అమీన్పూర్ వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న రాజేందర్ రెడ్డి నగర్ కాలనీలోని శ్రీ మైసమ్మ తల్లి ఆలయంలో ఆషాడ మాస వేడుకలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం అమ్మవారికి ఆలయ అర్చకులు పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పవిత్ర సందర్భం నందు అమ్మవారు ప్రత్యేకంగా శాకాంబరి దేవి అలంకరణలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. రకరకాల తాజా కూరగాయలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన అమ్మవారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ విశేష పూజల్లో చుట్టుపక్కల కాలనీల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శివ మీడియాతో మాట్లాడుతూ. "ఆషాడ మాసం సందర్భంగా ఈరోజు అమ్మవారిని భక్తుల కోర్కెలు తీర్చే శాకాంబరి దేవి అవతారంలో అలంకరించడం చాలా సంతోషంగా ఉంది. నిత్య జీవితంలో అన్నదాతలను, ప్రజలను చల్లగా చూసే ఆ తల్లి కటాక్షం అందరిపై ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించాము. అలాగే, రాబోయే ఆదివారం (వచ్చే వారం) మైసమ్మ తల్లి బోనాల పండుగను ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నాము. ఈ ఉత్సవాల్లో భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని, అమ్మవారికి బోనాలు సమర్పించి, తల్లి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నాముఅని తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలు, ప్రసాదం వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్షిప్ డే సందర్భంగా రక్షాబంధనం కట్టిన చేగుంట ఉపసర్పంచ్

**- "నీవు నాకు రక్ష - నేను నీకు రక్ష - మనిద్దరం కలిసి దేశానికి రక్ష"**



**చేగుంట, ఆగస్టు 02** ఫ్రెండ్షిప్ డే సందర్భంగా చేగుంట ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ తన స్నేహితులతో కలిసి ఒకరికొకరు రక్షాబంధనాలు కట్టుకున్నారు. ఈ సందర్భంగా "నీవు నాకు రక్ష – నేను నీకు రక్ష – మనిద్దరం కలిసి దేశానికి రక్ష" అనే నినాదంతో ముందుకు వెళదామని సంకల్పం తీసుకున్నారు. కార్యక్రమంలో స్నేహితులందరూ కలిసి స్వీట్లు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. అందరికీ ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ, ఇబ్రహీంపూర్ సొసైటీ చైర్మన్ కొండల్ రెడ్డి, చేగుంట గ్రామ రైతు నాయకుడు గాండ్ల శ్రీనివాస్, మైనార్టీ నాయకుడు మహ్మద్ నయీమ్ (టింక) గౌడ సంఘం నాయకులు వీరేశం గౌడ్ పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చేగుంట ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ

**- దేవాలయాలకు, వితంతు కుటుంబాలకు ప్రతి నెల ఆర్థిక సహాయం**





**చేగుంట ఆగస్టు 2** చేగుంట మండలం చేగుంట గ్రామ ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ తాను ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల దేవాలయాలకు వితంతు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఈ నెలలో చేగుంట మహంకాళి దేవాల యానికి దూప, దీప, నైవేద్యాలకు 5000 రూపాయలు,వడియారం పెద్దమ్మ దేవాలయానికి 5000 రూపాయలు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి దూప, దీప, నైవేద్యాలకు 8000 రూపాయలు అందజేశారు. అదేవిధంగా చేగుంట గ్రామంలో చిన్న వయసులో మరణించిన బాధిత కుటుంబాలకు వితంతు పింఛన్ గా 2000 రూపాయల చొప్పున సహాయం చేశారు. గాయత్రి భర్త ప్రసాద్, పొట్టి వాణి భర్త శ్రీనివాస్, కుటుంబాలకు చెరో 2000 రూపాయల పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ మాట్లాడుతూ "ప్రజలకు సేవ చేయడం కోసమే ఈ అవకాశం వచ్చింది. ఇలా సహాయం చేయగలుగుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కొనసాగిస్తాను" అని తెలిపారు. గ్రామస్తులు ఉపసర్పంచ్ రఫీ చేస్తున్న సేవను అభినందించారు.

# భానురు ధన మైసమ్మ బోనాల ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ఎమ్మెల్యే





**పటాన్చెరు, ఆగస్టు 02** పటాన్చెరు మండలం భానురు గ్రామంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ ధన మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయాల అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోపాల్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "భక్తిశ్రద్ధలతో పాటి గ్రామ బోనాలు.. నాయకులు శాపురం నరసింహారెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు!"





**పటాన్చెరు, ఆగస్టు 02:** ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని ముత్తంగి డివిజన్ పరిధిలోని పాటి గ్రామంలో బోనాల వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ముత్తంగి డివిజన్ సీనియర్ నాయకులు శాపురం నరసింహారెడ్డి , వారి కుటుంబ సభ్యులు తమ స్వగృహంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. గ్రామ ప్రజల సుఖసంతోషాలు, రాష్ట్ర అభివృద్ధి, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి మంచి పంటలు పండాలని, ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు మరియు ఐశ్వర్యాలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు.

బోనాల వేడుకల సందర్భంగా పాటి గ్రామం పూర్తిగా పండుగ వాతావరణంతో కళకళలాడింది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు సమర్పిస్తూ అమ్మవారిపై తమ భక్తిని చాటగా, యువత మరియు చిన్నారులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామంలోని ఆలయ పరిసరాలు భక్తజనాలతో నిండిపోయి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

సమాజంలో ఐక్యతకు బోనాలు ప్రతీక: శాపురం నరసింహారెడ్డి ఈ వేడుకలకు పాటి గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, వివిధ కాలనీల మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామానికి వచ్చిన ప్రతి భక్తుడికి శాపురం నరసింహారెడ్డి , వారి కుటుంబ సభ్యులు ఆత్మీయంగా స్వాగతం పలికి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాపురం నరసింహారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఇలాంటి సాంస్కృతిక, ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యత, సామరస్యం, పరస్పర ప్రేమాభిమానాలను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులతో కలిసి బోనాల ఊరేగింపులో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. భక్తులు 'జై మహంకాళి' నినాదాలతో అమ్మవారిని స్మరిస్తూ ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు. పాటి గ్రామంలో జరిగిన ఈ బోనాల వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో ముగిశాయి.

# ఏడుపాయల అమ్మవారికి ఫలపుష్ప అలంకరణ

**ఏడుపాయల, ఆగస్టు 2:** మెదక్ జిల్లా ప్రతినిధి పి. దుర్గేష్ గౌడ్ ఏడుపాయల శ్రీ వనదుర్గా భవాని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల పండ్లు, పుష్పాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. అరటి పండ్లు, ద్రాక్ష, ఆపిల్, నారింజ, దానిమ్మ, పుచ్చకాయ, పైనాపిల్ తదితర పండ్లతో రూపొందించిన ప్రత్యేక అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, అనంతరం మంగళహారతి నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులు ఈ అద్భుతమైన ఫలాలంకరణను చూసి భక్తి పరవశానికి లోనయ్యారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అర్చకులు ఆకాంక్షించారు.



# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు..

**- గ్రామ దేవతలకు బోనాల సమర్పణ**

**మెదక్ టుడే ఆగస్టు02:** మండల కేంద్రం పాపన్నపేటలో ఉన్న నల్ల పోచమ్మ, ముత్యాల పోచమ్మలకు ఆషాడ మాసం పురస్కరించుకొని ఆదివారం మున్నూరు కాపు సంఘం సభ్యులు బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవార్లకు ఒడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో వేప కొమ్మలు, కుంకుమ, పసుపు, పూలు, నైవేద్యంతో అందంగా అలంకరించిన కుండలను మహిళలు నెత్తిన పెట్టుకొని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. యువకులు, పోతురాజులు డీజే చప్పుల్ల మధ్య నృత్యం చేస్తూ సందడి చేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం పెద్దలు, సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బంధుమిత్రులతో సందడి వాతావరణం నెలకొంది.




# రిటైర్ అయిన రహానేకు బీసీసీఐ నుంచి ప్రతి నెలా ఎంత పెన్షన్, బెనిఫిట్స్ తెలిస్తే షాకే





భారత టెస్ట్ జట్టు మాజీ వైస్ కెప్టెన్, స్టార్ బ్యాటర్ అజింక్య రహానే ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్ల నుంచి సంన్యాసం తీసుకుంటున్నట్లు ప్రకటించాడు. ఒక ప్రత్యేక వీడియోను షేర్ చేస్తూ క్రీడాకారుడిగా తన మైదాన ప్రయాణాన్ని ముగిస్తున్నానని వెల్లడించాడు. అయితే క్రికెట్‌తో తన అనుబంధం ఇక్కడితో ముగిసిపోలేదని, తన సుదీర్ఘ అనుభవాన్ని, నేర్చుకున్న పాఠాలను యువ ఆటగాళ్లకు నేర్పిస్తూ క్రికెట్ రంగానికి సేవ చేస్తానని ఆయన పేర్కొన్నాడు. రిటైర్మెంట్ పొందిన ఆటగాళ్ల కోసం బీసీసీఐ నిర్వహిస్తున్నస్పెషల్ వెల్ఫేర్ స్కీమ్‌లో రహానే అత్యున్నత హైయెస్ట్ కేటగిరీ కిందకు వస్తాడు. ఆటగాళ్లకు పెన్షన్ నిధులు బీసీసీఐకి ఎక్కడి నుంచి వస్తాయి?క్రికెటర్లకు ఇచ్చే పెన్షన్ల కోసం బీసీసీఐ వద్ద ఒక ప్రత్యేక సంక్షేమ వ్యవస్థ ఉంది. ప్లాటినం జూబ్లీ కార్పస్ ఫండ్, ప్రత్యేక వెల్ఫేర్ ఫండ్ ద్వారా బీసీసీఐ ఈ నిధులను సేకరిస్తుంది. ముఖ్యంగా ఐపీఎల్ ప్లేఆఫ్ మ్యాచ్‌లు, టికెట్ల విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని ఈ ఫండ్‌కు కేటాయిస్తారు. రిటైర్ అయిన మాజీ ఆటగాళ్ల ఆర్థిక పరిస్థితి బాగుండాలని, వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలనే ఉద్దేశంతో బీసీసీఐ ఈ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది.రహానేకు ప్రతినెలా ఎంత పెన్షన్ వస్తుంది?బీసీసీఐ ప్రస్తుత పాలసీ ప్రకారం.. భారత్ తరఫున 25 లేదా అంతకంటే ఎక్కువ టెస్టు మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్లకు నెలకు రూ. 70,000 చొప్పున జీవితకాల పెన్షన్ లభిస్తుంది. రహానే తన కెరీర్‌లో ఏకంగా 85 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. దీనితో పాటు 90 వన్డేలు, 20 టీ20 మ్యాచ్‌లలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అందువల్ల ఆయనకు ప్రతి నెలా రూ. 70,000 పెన్షన్ ఖాతాలో జమ అవుతుంది. కాగా రహానే ముంబై రంజీ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నందున ముంబై క్రికెట్ అసోసియేషన్ నుంచి కూడా పెన్షన్ పొందే అర్హత ఉంది. కానీ నిబంధనల ప్రకారం బీసీసీఐ లేదా స్టేట్ అసోసియేషన్ రెండింటిలో ఏదో ఒకదాని నుంచే పెన్షన్ ఎంచుకోవాల్సి ఉంటుంది. రహానే బీసీసీఐ పెన్షన్‌నే ఎంచుకునే అవకాశం ఉంది.పెన్షన్‌పై ఉన్న ముఖ్యమైన నిబంధన ఏమిటి?రహానేకు లభించే ఈ జీవితకాల పెన్షన్‌పై ఒక కీలకమైన షరతు ఉంది. ఒకవేళ రహానే భవిష్యత్తులో బీసీసీఐలో లేదా జాతీయ జట్టులో జీతం లభించే ఏదైనా అధికారిక పదవిని (ఉదాహరణకు కోచ్, సెలెక్టర్ వంటివి) చేపడితే, ఆయనకు వచ్చే నెలవారీ పెన్షన్ నిలిపివేస్తారు. మళ్లీ ఆ పదవి నుంచి తప్పుకున్న వెంటనే పెన్షన్ పునరుద్ధరిస్తారు. రహానే తన రిటైర్మెంట్ పోస్ట్‌లో భవిష్యత్తులో కోచింగ్ వైపు వెళ్లే ఆలోచన ఉందనే

# అన్‌క్లెయిమ్ డబ్బును వడ్డీతో ఎలా పొందాలో తెలుసా?




షనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)లో పెట్టుబడి పెట్టిన లక్షలాది మంది ఖాతాదారులకు ఒక ముఖ్యమైన సూచన వెలువడింది. గతంలో చేసిన కానీ ఖాతాలో జమ కాని కాంట్రిబ్యూషన్లు ఉన్నా, అవి శాశ్వతంగా కోల్పోయినట్లుకాదని నిపుణులు చెబుతున్నారు. అర్హులైన వారు నిర్దిష్ట ప్రక్రియ ద్వారా వాటిని తిరిగి పొందే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ 'సబ్‌స్క్రైబర్స్ పెన్షన్ కాంట్రిబ్యూషన్ ప్రొటెక్షన్ అకౌంట్' () అనే ప్రత్యేక భద్రతా ఖాతాను నిర్వహిస్తోంది. ఇందులో సబ్‌స్క్రైబర్ చెల్లించినప్పటికీ (పర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నంబర్)కు జమ కాని నిధులు నిల్వ ఉంటాయి. సృష్టించకపోవడం, సిస్టమ్ లోపాలు లేదా మధ్యవర్తుల సమస్యలు వంటి కారణాల వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది.సాధారణంగా క్లెయిమ్ చేయని నిధులు 7 సంవత్సరాల తర్వాత కు బదిలీ అవుతాయి. అయితే కొన్ని సందర్భాల్లో మధ్యవర్తి అంతరాయం వల్ల ముందుగానే కూడా బదిలీ కావచ్చు. ముఖ్యంగా లేదా అగ్రిగేటర్ ద్వారా చెల్లించిన మొత్తాలు ఖాతాలో కనిపించకపోతే, సబ్‌స్క్రైబర్లు క్లెయిమ్‌కు అర్హులవుతారు. క్లెయిమ్ ప్రక్రియలో భాగంగా, నిర్దేశిత ఫారం మరియు చెల్లింపు రుజువులను సమర్పించాలి. ఈ క్లెయిమ్‌నుకి నేరుగా లేదా సంబంధిత మధ్యవర్తి ద్వారా దాఖలు చేయవచ్చు. లోకి బదిలీ అయిన తేదీ నుంచి 25 సంవత్సరాల వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుంది. ధృవీకరణ అనంతరం, అసలు మొత్తం మాత్రమే కాకుండా వర్తించే వడ్డీతో కూడిన మొత్తం నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది.

# కేవలం రూ.50 వేలు ఖర్చు పెడితే చాలు నెలకు రూ.60 వేల సంపాదన.



వ్యాపారం అంటే లక్షలు, కోట్లతో కూడుకున్న పని అని చాలామంది పొరపాటు పడుతుంటారు. మీరు బిజినెస్ స్టార్ట్ చేయాలంటే లక్షలు, కోట్లు అవసరం లేదు. తక్కువ పెట్టుబడితో మొదలుపెట్టగలిగే వ్యాపారాలు చాలానే ఉన్నాయి. మీ దగ్గర రూ. 50 వేలు ఉన్నా మంచి వ్యాపారం ప్రారంభించి అధిక ఆదాయం పొందవచ్చు. సరైన ప్లానింగ్ తెలివి, హార్డ్ వర్క్ చేసే తత్వం ఉంటే బాగా డబ్బులు సంపాదించవచ్చు. బిజినెస్ స్టార్ట్ చేసిన తక్కువ సమయంలోనే డబ్బులు మీ చేతిలోకి వస్తాయి. రూ. 50 వేలలో మొదలుపెట్టగలిగే ఐదు బెస్ట్ బిజినెస్‌ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

హోమ్ ఫుడ్ బిజినెస్

ఫుడ్ బిజినెస్ చేయాలంటే రూమ్ అవసరం లేదు. కేవలం మీ వంటిట్లోనే ఆహార పదార్థాలు వండి విక్రయించవచ్చు. ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులకు మీరు విక్రయించి డబ్బులు సంపాదించవచ్చు. రోజుకు మీరు 30 నుంచి 50 మందికి అందించినా నెలకు రూ. 60 వేల వరకు సంపాదించవచ్చు. ఖర్చులు పోను మీకు రూ. 30 వేల వరకు మిగులుతాయి. అయితే కిరాణా సరుకులకు రూ. 15 వేలు, ప్యాకింగ్ మెటీరియల్స్‌కు రూ. 10 వేలు, డెలివరీ రూ. 15 వేలు ఖర్చు అవుతుంది. ఇక వంట పాత్రలకు రూ. 10 వేలు అవుతుంది. రూ. 50 వేల ఖర్చుతో మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేయవచ్చు.

ఇక మొబైల్ యాక్సెసరీస్ విక్రయం

మొబైల్ ఛార్జర్లు, ఇయర్ ఫోన్లు, పవర్ బ్యాంక్, టెంపర్డ్ గ్లాస్ వంటివి విక్రయించడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు. ఎక్కువగా విక్రయాలు జరిగితే నెలకు రూ. 25 నుంచి రూ. 40 వేల వరకు మీరు సంపాదించవచ్చు. స్టాక్ ఖర్చు రూ. 35 వేలు, షెల్ఫ్ రూ. 10 వేలు, ప్రచారానికి రూ. 5 వేలు ఖర్చు అవుతుంది.

ప్రింటింగ్, జిరాక్స్

జారాక్స్, లామినేషన్, కలర్ ప్రింట్, స్పైరల్ బైండింగ్ వంటి వాటి ద్వారా మీరు డబ్బులు సంపాదించవచ్చు. స్కూల్స్, కాలేజీలు, ఆఫీసుల దగ్గర మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేస్తే డబ్బులు ఎక్కువగా వస్తాయి. నెలకు రూ. 30 వేల నుంచి రూ. 50 వేల వరకు సంపాదించవచ్చు. ప్రింటర్‌కు రూ. 20 వేలు, కంప్యూటర్ రూ. 20 వేలు, పేపర్, ఇంక్ రూ. 10 వేలు ఖర్చు అవుతుంది.

నేచురల్ ప్రొడక్ట్స్ అమ్మకం

రాగి పిండి, కారం పొడి, సజ్జ పిండి, పసుపు, ఆర్గానిక్ బెల్లం, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ వంటి వాటివి విక్రయించే ఆదాయ పొందవచ్చు.

# కోహ్లీ, అభిషేక్ తర్వాత ఈషాన్..




భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ ఈషాన్ కిషన్ ఇటీవల ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో 900 రేటింగ్ పాయింట్ల మార్కును దాటి సంచలనం సృష్టించాడు. ప్రస్తుతం ఆయన 916 రేటింగ్ పాయింట్లతో టీ20 ర్యాంకింగ్స్‌లో నంబర్-1 స్థానంలో కొనసాగుతున్నాడు. జింబాబ్వే పర్యటనలో అద్భుతమైన ఫామ్‌ను కనబరిచి ఆ సిరీస్‌లో రెండవ అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలవడమే అతని రేటింగ్ ఈ స్థాయికి చేరడానికి ప్రధాన కారణం. ఈ ఘనతతో ఐసీసీ ర్యాంకింగ్స్ చరిత్రలో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన టాప్-5 భారత బ్యాటర్ల జాబితాలో ఈషాన్ కిషన్ తన పేరును లిఖించుకున్నాడు.

అగ్రస్థానంలో నిలిచిన కింగ్ కోహ్లీ


ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ తరఫున అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఆయన తన కెరీర్ అత్యుత్తమంగా టెస్టుల్లో 937 రేటింగ్ పాయింట్లను సాధించాడు. మూడు ఫార్మాట్లలోనూ (టెస్టులు, వన్డేలు, టీ20లు) 900 కంటే ఎక్కువ రేటింగ్ పాయింట్లు సాధించిన ఏకైక భారతీయ ఆటగాడిగా విరాట్ చరిత్ర సృష్టించాడు. వన్డేలలో 911 పాయింట్లు, టీ20లలో 909 పాయింట్ల వరకు ఆయన చేరుకున్నాడు. ప్రస్తుతం టెస్టులు, టీ20లకు గుడ్ బై చెప్పిన విరాట్ కోహ్లీ, కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతూ 2027 ప్రపంచ కప్ సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు.

గవాస్కర్?ను దాటేసిన అభిషేక్ శర్మ

ఈ జాబితాలో భారత యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మ దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్‌ను దాటేసి రెండవ స్థానంలో నిలిచాడు. గవాస్కర్ తన టెస్టు కెరీర్‌లో అత్యుత్తమంగా 916 రేటింగ్ పాయింట్లు సాధించగా, అభిషేక్ శర్మ టీ20లలో ఏకంగా 931 రేటింగ్ పాయింట్లతో ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. కొంతకాలం పాటు టీ20 నంబర్-1 బ్యాటర్‌గా రాజ్యమేలిన అభిషేక్ శర్మ, జింబాబ్వే పర్యటనలో కాస్త తడబడటంతో ప్రస్తుతం రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.


# ఫ్లిప్‌కార్ట్‌లో షాపింగ్ చేస్తే నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ ఉచితం!

మీరు తరచుగా ఫ్లిప్‌కార్ట్‌లో షాపింగ్ చేస్తుంటే, మీకోసం ఒక శుభవార్త ఉంది. ఆ కంపెనీ నెట్‌ఫ్లిక్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీని కింద ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులు ప్రతి నెలా ఒక ఉచిత నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను పొందుతారు. దీని కోసం ఒక క్యాలెండర్ నెలలో రూ. 299 లేదా అంతకంటే ఎక్కువ విలువ గల నాలుగు అర్హత గల ఆర్డర్‌లను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ ఆఫర్ ఆగస్టు 1 నుండి ప్రారంభమవుతుంది. షాపింగ్‌తో పాటు వినియోగదారులకు అదనపు రివార్డులను అందించడమే దీని ఉద్దేశ్యం. ఈ ఆఫర్ కింద, వినియోగదారులు ఫ్లిప్‌కార్ట్, ఫ్లిప్‌కార్ట్ గ్రోసరీ, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌లో షాపింగ్ చేయడం ద్వారా తమ అర్హత గల ఆర్డర్‌లను పూర్తి చేయవచ్చు. వినియోగదారుడు రూ. 299 లేదా అంతకంటే ఎక్కువ విలువ గల నాలుగవ అర్హత గల ఆర్డర్‌ను పూర్తి చేసిన వెంటనే, వారు ఎటువంటి అదనపు చెల్లింపు లేకుండా ఫ్లిప్‌కార్ట్ యాప్ ద్వారా 30 రోజుల పాటు నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను పొందుతారు.



అంటే, నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను అన్‌లాక్ చేయడానికి ఒక సభ్యుడు నెలకు కనీసం రూ. 1,196 కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అయితే ప్రతి ఆర్డర్ విలువ కనీసం రూ. 299 ఉండాలనేది షరతు. ఇది నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్‌ను విడిగా కొనుగోలు చేయడం కాదు, నిర్దేశించిన కొనుగోలు లక్ష్యాన్ని చేరుకున్న తర్వాత మాత్రమే ఈ ప్రయోజనం లభిస్తుంది.ప్రతి నెలా లక్ష్యాన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ సౌకర్యం కేవలం ఒక్కసారి మాత్రమే అందుబాటులో ఉండదు. వినియోగదారుడు వచ్చే నెలలో ఉచిత నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను పొందాలనుకుంటే, వారు అదే నెలలో మళ్లీ రూ. 299 లేదా అంతకంటే ఎక్కువ విలువ గల నాలుగు అర్హత గల ఆర్డర్‌లను పూర్తి చేయాల్సి ఉంటుంది. అంటే ఈ రివార్డును ప్రతి నెలా మళ్లీ సంపాదించుకోవాల్సి ఉంటుంది.

# పాండ్యా బ్రదర్స్ మళ్లీ కలిసిపోయారా




భారత క్రికెట్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన అన్నదమ్ముల జోడీలలో హార్దిక్ పాండ్యా, కృణాల్ పాండ్యా ముందుంటారు. మైదానంలోనైనా, బయటనైనా వీరు ఎప్పుడు కలిసి కనిపించినా అభిమానుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంటుంది. అయితే గత కొన్ని నెలలుగా వీరిద్దరి మధ్య విభేదాలు వచ్చాయని, అసలు మాట్లాడుకోవడం లేదంటూ రకరకాల రూమర్లు ప్రచారంలో ఉన్నాయి. ఈ క్రమంలోనే తాజాగా వీరిద్దరూ ముంబై ఎయిర్‌పోర్ట్‌లో కలిసి నవ్వుతూ మాట్లాడుకుంటున్న ఒక వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. దీంతో అన్నదమ్ములిద్దరూ తమ విభేదాలను మరచి మళ్లీ కలిసిపోయని ఫ్యాన్స్ భావించారు.వైరల్ వీడియో వెనుకున్న అసలు నిజం ఇదేఅయితే ఈ వైరల్ వీడియో వెనుకున్న అసలు నిజం వేరే ఉంది. నెట్టింట చక్కర్లు కొడుతున్న ఆ క్లిప్ ఇటీవల తీసింది కాదని, అది చాలా పాత వీడియో అని తేలింది. ఎవరో అభిమాని పాత వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అది కాస్తా ఇటీవల జరిగిందేమోనని నెటిజన్లు భ్రమపడ్డారు. కాబట్టి హార్దిక్, కృణాల్ మళ్లీ కలిసిపోయారని చెప్పడానికి ఈ వీడియో ఎలాంటి ఆధారం కాదు. వీరిద్దరి ప్రస్తుత సంబంధాల గురించి స్పష్టమైన సమాచారం ఏదీ అందుబాటులో లేదు.అసలు హార్దిక్ -- కృణాల్ మధ్య ఏం జరిగింది?కొద్ది నెలల క్రితం భారత జట్టు టీ20 ప్రపంచకప్ గెలిచిన సమయంలో కృణాల్ పాండ్యా తన సోదరుడైన హార్దిక్‌కు కనీసం శుభాకాంక్షలు కూడా చెప్పకపోవడంతో వీరి మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తలు బలంగా వినిపించడం మొదలైంది. హార్దిక్ పాండ్యా, నటాషా స్టాన్‌కోవిచ్ విడాకుల విషయంలో కుటుంబంలో వచ్చిన విభేదాలే దీనికి కారణమని కొన్ని కథనాలు పేర్కొన్నాయి. మరికొన్ని నివేదికల ప్రకారం.. హార్దిక్ తన వ్యక్తిగత జీవితంపై దృష్టి పెట్టడం వల్లే అందరికీ కొద్దిగా దూరంగా ఉంటున్నాడని తెలుస్తోంది.

సోమవారం, ఆగస్టు 03, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక





కొన్ని సినిమాలతోనే చాలా మంది హీరోయిన్ ఇండియా వైడ్ గా క్రేజ్ తెచ్చుకుంటున్నారు. ఒకే ఒక్క సినిమాతో పాన్ ఇండియా స్టార్స్ గా మారిన హీరోయిన్స్ ఎంతో మంది ఉన్నారు. ఈ వయ్యారి భామ కూడా అదే కోవకు చెందింది. ఆమె మరెవరో కాదు బాలీవుడ్ హాట్ బ్యూటీ సోనాల్ చౌహాన్. చేసింది తక్కువ సినిమాలే అయినా సోషల్ మీడియాలో, సినీ వర్గాల్లో ఈమెకు విపరీతమైన క్రేజ్ ఉంది. ఈ అమ్మడు ఆశించిన స్థాయిలో ఆఫర్స్ అందుకోలేకపోతుంది. అయితే, ఈమె కెరీర్‌లో ఒకే ఒక సినిమా ఏకంగా 30 ముద్దు సీన్ల కారణంగా అప్పట్లో సంచలనంగా మారింది. 1987 మే 16న నోయిడాలో జన్మించిన సోనాల్ చౌహాన్, ఢిల్లీలోని గార్గి కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. 2005లో 'మిస్ వరల్డ్ టూరిజం' టైటిల్‌ను గెలుచుకున్న తొలి ఇండియన్‌గా ఆమె రికార్డు సృష్టించింది. ఆ తర్వాత హిమేష్ రేష్మియా పాపులర్ మ్యూజిక్ ఆల్బమ్ 'ఆప్కా సురూర్'లోని 'సంఝో నా' సాంగ్‌తో పాపులర్ అయ్యింది. అయితే, ఈమె కెరీర్‌లో ఒకే ఒక సినిమా ఏకంగా 30 ముద్దు సీన్ల కారణంగా అప్పట్లో సంచలనంగా మారింది. 1987 మే 16న నోయిడాలో జన్మించిన సోనాల్ చౌహాన్, ఢిల్లీలోని గార్గి కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. 2005లో 'మిస్ వరల్డ్ టూరిజం' టైటిల్‌ను గెలుచుకున్న తొలి ఇండియన్‌గా ఆమె రికార్డు సృష్టించింది. ఆ తర్వాత హిమేష్ రేష్మియా పాపులర్ మ్యూజిక్ ఆల్బమ్ ' ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ క్రేజ్‌తో 2008లో ఇమ్రాన్ హష్మీ సరసన జన్నత్ సినిమాతో బాలీవుడ్‌లోకి గ్రాండ్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా సూపర్ హిట్ అవ్వడమే కాకుండా, సోనాల్‌ను ఓవర్ నైట్ స్టార్ డమ్ తో పాటు కుర్రాళ్ల డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది. అయితే ఆతర్వాత అవకాశాలు అందుకోవడం లోనే సోనాల్ వెనకబడింది. ఈ క్రమంలోనే 2013లో ఆమె నీల్ నితిన్ ముఖేష్‌తో కలిసి '3+ -- ఎ కిల్లర్ కనెక్షన్' అనే హర్రర్ థ్రిల్లర్ చిత్రంలో నటించింది. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది.

## ఒకే ఒక్క సినిమా.. 30 లిప్ లాక్స్.

సోనాల్ చౌహాన్



## నా పర్సనల్ లైఫ్ గురించి మీకేం తెలుసు..?

దక్షిణాది సినీప్రియులకు అత్యంత ఇష్టమైన హీరోయిన్లలో అనుపమ పరమేశ్వరన్ ఒకరు. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. చాలా కాలంగా సైలెంట్ అయిన ఈ కేరళ కుట్టి.. ఇప్పుడిప్పుడే తిరిగి సినిమాల్లో, అటు సోషల్ మీడియాలో యాక్టివ్ అయ్యింది. తాజాగా తన కొత్త సినిమా ప్రెస్ మీట్ లో పాల్గొంది.

అనుపమ పరమేశ్వరన్.. తెలుగులో వన్ ఆఫ్ ది టాప్ హీరోయిన్. కొన్నాళ్లుగా సైలెంట్ అయిన ఈ అమ్మడు.. ఇప్పుడు తిరిగి అటు సోషల్ మీడియా, ఇటు సినిమాల్లో యాక్టివ్ అయ్యింది. తాజాగా ఆమె నటిస్తున్న లేటేస్ట్ మూవీ క్రేజీ కళ్యాణం. ఇందులో తరుణ్ భాస్కర్, అఖిల్ రాజ్, వీగే నరేశ్, కిరిటీ కీలకపాత్రలు పోషిస్తున్నారు. యారో సినిమాస్ బ్యానర్ పై బూసం జగన్మోహన్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి భద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను త్వరలోనే అడియన్స్ ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ క్రమంలోనే ఆగస్ట్ 1న హైదరాబాద్ లో ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్ జరగ్గా.. డైరెక్టర్ నందినీ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో అనుపమకు వరుస ప్రశ్నలు ఎదురయ్యాయి. ముఖ్యంగా ఇటీవల ఆమె చేసిన ఇన్ స్టా పోస్ట్ పై ప్రశ్నించగా తనదైన స్టైల్లో రియాక్ట్ అయ్యింది. మీడియా ఇంటరాక్షన్ సందర్భంగా, రిపోర్టర్ అనుపమను ఆమె గతంలో ప్రైవేట్‌గా ఉండేవారని, అయితే గడిచిన కొన్ని రోజులుగా సోషల్ మీడియా ద్వారా విషయాలను బయటపెట్టడం అవసరమా అని ప్రశ్నించారు. ముఖ్యంగా ఆమె అభిమానులతో రీల్స్ ద్వారా కనెక్ట్ అయ్యేవారని, కానీ ఇప్పుడు పరిస్థితి భిన్నంగా ఉందని రిపోర్టర్ పేర్కొన్నారు. ఇందుకు అనుపమ స్పందిస్తూ.. "అది నా సోషల్ మీడియా. నేను ఏమి పోస్ట్ చేయాలో నేను నిర్ణయించుకుంటాను," అని అన్నారు. తాను దేనినీ బయటపెట్టలేదని, కేవలం ఒక మహిళ పరివర్తన గురించి మాట్లాడుతున్నానని, అలా చేసినందుకు గర్వపడుతున్నానని ఆమె తెలిపారు. రిపోర్టర్ అది అవతలి వారిని నిందించడం కాదా అని అడగగా, అనుపమ, "నా గురించి మీకు ఏమి తెలుసా? నా జీవితం గురించి మీకు ఏమి తెలుసు?" అని ఎదురు ప్రశ్నించారు. ఎవరికీ తెలియదని రిపోర్టర్ ఒప్పుకోవడంతో, అనుపమ "సో, సో పర్వాలేదు. అది మా ఇన్‌స్టాగ్రామ్. మాకు నచ్చినది మేము పోస్ట్ చేస్తాము. అంతే," అని ముగించారు. ప్రస్తుతం అనుపమ చేసిన కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి.





## మొన్న కామాఖ్య.. నేడు చైనా పీస్.

నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాథ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా 'చైనా పీస్'. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. యూనిక్ కాన్సెప్ట్, ఆకట్టుకునే ప్రెజెంటేషన్, యాక్షన్, థ్రిల్, హ్యూమర్ ఎలిమెంట్స్‌తో విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఇంతకుముందు 'చైనా పీస్' పేరుతో ప్రేక్షకులకు పరిచయమైన ఈ చిత్రం, ఇప్పుడు 'సీక్రెట్ సోల్జర్' పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్రానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) యూ/ఏ 16ం సర్టిఫికెట్ జారీ చేసింది.

అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని 2026 సెప్టెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి సురేష్ రగుతు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా, మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్‌గా పనిచేశారు. నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్, హర్షిత బండ్కమూరి, కమల్ కామరాజు, తులసి, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ తదితరులు ఈ సినిమాలో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారుటెక్నికల్ టీం:రచన, దర్శకత్వం: అక్కి విశ్వనాథ రెడ్డిబ్యానర్: మూన్ లైట్ డ్రీమ్స్‌డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: సురేష్ రగుతుసంగీతం: కార్తీక్ రోడ్రిగ్జ్ఎడిటర్: మార్తాండ్ కె. వెంకటేష్‌పీఆర్వో: తేజస్వీ సజ్జా

## ఎల్లమ్మా తల్లీ.. దీవించమ్మా!
### బోనమెత్తిన టాలీవుడ్ హీరోయిన్..



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల మహోత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. తరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాల మధ్య భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ మొక్కులు తీర్చుకుంటున్నారు. హైదరాబాద్ నగర వ్యాప్తంగా బోనాల సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. సామాన్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు కూడా ఈ వేడుకల్లో భాగమవుతున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ హీరోయిన్ వాసవి గణేశన్ బోనాల ఉత్సవాల్లో పాల్గొంది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా బోనాల సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. సామాన్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు కూడా ఈ వేడుకల్లో భాగమవుతున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ హీరోయిన్ వాసవి గణేశన్ బోనాల ఉత్సవాల్లో పాల్గొంది. హుషారు పిట్టలతో హీరోయిన్ గా పరిచయం కానున్న వాసవీ గణేశన్ తాజాగా బోనమెత్తింది. అనంతరం ఈ వేడుకకు సంబంధించిన పొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. వీటికి 'ఎల్లమ్మా తల్లీ బ్లెస్సింగ్స్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. హుషారు పిట్టలతో హీరోయిన్ గా పరిచయం కానున్న వాసవీ గణేశన్ తాజాగా బోనమెత్తింది. అనంతరం ఈ వేడుకకు సంబంధించిన పొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. వీటికి 'ఎల్లమ్మా తల్లీ బ్లెస్సింగ్స్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. ఈ ఫొటోల్లో చీరకట్టులో చాలా సంప్రదాయబద్ధంగా దర్శనమిచ్చింది వాసవి గణేశన్. ప్రస్తుతం ఈ యంగ్ హీరోయిన్ బోనాల ఫొటోలు నెటిజన్లను బాగా ఆకట్టుకుంటున్నాయి. కాగా వాసవి హీరోయిన్ గా నటిస్తోన్న హుషారు పిట్టలు సినిమా స్వాతంత్ర దినోత్సవం కానుకగా ఆగస్టు 15న విడుదల కానుంది.

ఈ ఫొటోల్లో చీరకట్టులో చాలా సంప్రదాయబద్ధంగా దర్శనమిచ్చింది వాసవి గణేశన్. ప్రస్తుతం ఈ యంగ్ హీరోయిన్ బోనాల ఫొటోలు నెటిజన్లను బాగా ఆకట్టుకుంటున్నాయి. కాగా వాసవి హీరోయిన్ గా నటిస్తోన్న హుషారు పిట్టలు సినిమా స్వాతంత్ర దినోత్సవం కానుకగా ఆగస్టు 15న విడుదల కానుంది.

## ఇప్పుడు ఉన్న హీరోలలో అతడు చాలా స్పెషల్.



తెలుగు చిత్రసీమలో నాలుగు దశాబ్దాలుగా హీరోగా, సహయ నటుడిగా రాణిస్తున్నారు శ్రీకాంత్. ఇప్పటికీ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. అయితే ఓ ఇంటర్వ్యూలో శ్రీకాంత్ మాట్లాడుతూ.. తన ప్రస్తుత కెరీర్ దశను ఒక "బోనస్" గా తెలిపారు. "సెకండ్ ఇన్నింగ్స్" లో తాను టెన్షన్లు లేకుండా పనిచేయడాన్ని ఆస్వాదిస్తున్నానని, డబ్బు కంటే ఇదే ముఖ్యమని ఆయన అన్నారు. ఇదివరకు హీరోగా ఉన్నదానికంటే ఇప్పుడు మరింత సంతృప్తిగా ఉన్నానని వెల్లడించారు. తన కుమారుడు రోషన్ కెరీర్ ను పర్యవేక్షిస్తూనే, తాను కూడా విభిన్నమైన కథాంశాలతో హీరోగా సినిమాలు చేయాలనే ఉద్దేశం ఉందని చెప్పారు. ఓటీటీ ప్లాట్‌ఫామ్ చరణ్ లోనూ ఉన్నాయని అన్నారు. చరణ్ చాలా మెచ్యూర్డ్, ఇంటెలిజెంట్ వ్యక్తి అని, డిగ్నిఫైడ్ గా ఉంటాడని ప్రశంసించారు. ఆర్ఆర్ఆర్ వంటి భారీ విజయం సాధించి, అంతర్జాతీయ స్టార్ గా ఎదిగినా కూడా చరణ్ లో ఎలాంటి గర్వం లేదని, సెట్ లో చాలా సింపుల్ గా ఉంటాడని శ్రీకాంత్ వివరించారు. చిరంజీవి మాదిరిగానే చరణ్ కూడా అందరినీ దగ్గరకు తీసుకుని మాట్లాడుతూ, అన్నయ్య అని పిలుస్తూ ఎంతో గౌరవం ఇస్తాడని తెలిపారు. చరణ్ లోని డీసెంట్ స్వభావం, హుందాతనం తనకు బాగా నచ్చుతాయని చెప్పారు. వయసులో చిన్నవాడైనప్పటికీ, చాలా పరిణతి చెందిన వ్యక్తి అని అన్నారు.

## తెలుగులో ఆ హీరో ఫుల్ హార్డ్ వర్కర్.. కామెడీ టైమింగ్ మాత్రం వేరే లెవల్.



సౌత్ ఇండస్ట్రీలో నటుడిగా, దర్శకుడిగా, కొరియోగ్రాఫర్ గా తనదైన ముద్రవేశారు ప్రభుదేవ. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో కీలకపాత్రలు పోషించారు. అలాగే అద్భుతమైన పాటలకు కొరియోగ్రఫీ అందించారు. అంతేకాకుండా సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించి దర్శకుడిగానూ సక్సెస్ అయ్యారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తనకు తెలుగులో ఇష్టమైన హీరో గురించి.. అలాగే ఆయన యాక్టింగ్, హార్డ్ వర్కింగ్, కామెడీ టైమింగ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకు మెగాస్టార్ చిరంజీవి అంటే చాలా ఇష్టమని.. ఆయన కింగ్ ఆఫ్ హార్డ్ వర్కింగ్ అని అన్నారు. ఆ రోజుల్లో చిరంజీవి డ్యాన్సర్లలో అగ్రస్థానంలో ఉన్నారని.. ఆయన అలుపెరుగని కృషిని మరోసారి గుర్తు చేసుకున్నారు. ప్రభుదేవా మాట్లాడుతూ, "చిరంజీవి సార్ నిజంగానే కింగ్ ఆఫ్ హార్డ్ వర్కింగ్. ఆయనకు అలుపే లేదు," అని ప్రభుదేవా అన్నారు. తనతో ఉన్న జ్ఞాపకాలను పంచుకుంటూ, "సాయంత్రం రిహార్సల్స్‌కి పిలిచి ఆయన డ్యాన్స్ చేస్తూ ఉండేవారు. నేను అలా కూర్చుని చూసేవాడిని. ఆయన ఇంట్లో దోశలు భయంకర ఫేమస్. ఆ దోశలు నన్ను తినపెట్టి, ఆయన మళ్ళీ డ్యాన్స్ ప్రాక్టీస్ చేస్తూ ఉండేవారు. చిరంజీవి సార్ అంతటి అంకితభావంతో పనిచేసేవారు" అని వివరించారు. చిరంజీవికి స్టార్‌డమ్

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com